TELTEL/2021/81079 తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం, ఏప్రిల్ 14, 2024 సంపుటి : 4 సంచిక : 187 వెల : రూ. 6.00 పేజీలు : 09

హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDHRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079 తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

## ఐశ్వర్య.. తొలి ట్రాన్స్‌జెండర్ సివిల్ సర్వెంట్



(- మిగిలినది 2వ పేజీలో )

# రాహుల్ రెండుచోట్ల పోటీ



♦ వయనాడ్‌తోపాటు అమేథి నుంచి పోటీకి రెడీ
♦ రాయబరేలి నుంచి పోటీకి ప్రియాంక సై

**అక్షర విజేత :**
లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసారి మళ్లీ కేరళలోని వయనాడ్ నుంచే పోటీ చేస్తున్నారు. అయితే దీంతో దీర్ఘకాలంగా గాంధీ కుటుంబం ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని అమేథి నుంచి రాహుల్ పారిపోయారనే విమర్శల నేపథ్యంలో అక్కడి నుంచి కూడా ఈసారి పోటీ చేసేందుకు రాహుల్‌గాంధీ సిద్ధమైనట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. 2019 ఎన్నికల్లో అమేథి నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అదే ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీచేసి గెలుపొందారు.
దీంతో వయనాడ్ తనకు సురక్షితమైన సీటుగా భావించి ఈ ఎన్నికల్లో రాహుల్ వయనాడ్ నుంచే పోటీచేస్తున్నారు. మరోవైపు సోనియాగాంధీ రాజ్యసభకు వెళ్లడంతో.. ఓటమి భయంతోనే రాయబరేలీ నుంచి గాంధీ కుటుంబం తప్పుకుందనే విమర్శలు వచ్చాయి. దీంతో రాహుల్ తన మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. వయనాడ్‌తో పాటు అమేథిలో రాహుల్ పోటీ చేయడానికి సిద్ధపడగా, రాయబరేలి నుంచి ప్రియాంక పోటీచేసే ఛాన్స్ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

(- మిగిలినది 2వ పేజీలో )

## మణిపూర్‌లో ఘర్షణలో ఇద్దరి మృతి



**అక్షర విజేత ఇంఫాల్:**
మణిపూర్‌లోని తూర్పు ఇంఫాల్ జిల్లాలో శనివారం రెండు సాయుధ గ్రూపుల మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కాంగ్‌పోక్పి జిల్లా సరిహద్దుల్లో ఈ ఘర్షణ జరిగింది.
మృ తులను గుర్తించవలసి ఉంది. పరిస్థితిని అదుపు చేసేందుకు కేంద్ర, రా ష్ట్ర బలగాలను సంఘటన స్థలానికి తరలించారు. తెంగ్నౌపాల్ జిల్లాలో శుక్రవారం గ్రామ వాలంటీర్లు, గు ర్తు తెలియని సాయుధుల మధ్య జ రిగిన ఘర్షణలో ముగ్గురు గాయపడ్డారు.ఏడాదిగా జాతుల మధ్య ఘ ర్షణల్లో 219 మంది మరణించారు.

## వందే భారత్‌పై రాళ్ల దాడి



**అక్షర విజేత న్యూఢిల్లీ :**
'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైళ్లపై రాళ్ల దాడులు కొనసాగుతున్నాయి. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ %– –% గయ రైల్వే సెక్షన్‌లోని కర్వాండియా రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం వందే భారత్ రైలుపై రాళ్ల దాడి జరిగింది . బనారస్ నుంచి రాంచీ వెళ్తుండగా, ససారం రైల్వే స్టేషన్ సమీపంలో ఈ రైలుపై కొందరు వ్యక్తులు రాళు రువ్వారు. ఓ రాయి సీ7 బోగీ కిటికీకి బలంగా తగలడంతో అద్దాలు పగిలిపోయాయి. భారీ శబ్దం వినిపించడంతో ఓ ప్రయాణికుడు రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. ససారం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## కంగనా రనౌత్‌పై పోటీకి కాంగ్రెస్ నుంచి విక్రమాదిత్య



**అక్షర విజేత సిమ్లా :**
బాలీవుడ్ నటి కంగనా రనౌత్ భారతీయ జనతా పార్టీ తరఫున హిమాచల్ ప్రదేశ్‌లో గల మండి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. కంగనాకు పోటీగా కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్‌ను పోటీకి దించింది. ఈ విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ ప్రతిభా సింగ్ ప్రకటించారు. ప్రతిభా సింగ్ కుమారుడే విక్రమాదిత్య సింగ్. మండి ప్రజలు ఎల్లప్పుడూ తమతో ఉంటారని, ఈసారి కూడా ఉంటారని ప్రతిభా సింగ్ ధీమాతో ఉన్నారు. కంగనా రనౌత్‌పై కాంగ్రెస్ పార్టీ గట్టి అభ్యర్థినే బరిలోకి దింపిందని చెప్పొచ్చు. మండి నుంచి కాంగ్రెస్ ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. కంగనాను గెలిపించుకోవడానికి బీజేపీ ఎలాంటి ఎత్తులు వేస్తుందో చూడాలి.

## నిన్న ఒక్కటే.. ఇప్పుడు పక్కలో బల్లెం

- ముగ్గురూ ముగ్గురే.. బీఆర్ఎస్ పార్టీ
- బరిలో వరంగల్ ఎంపీ అభ్యర్థులు
- కడియం కావ్య, మారపల్లి సుధీర్, అరూరి
- పదవుల కోసం పార్టీ మారిన నేతలు
- ఒకరిపై ఒకరు పరుషమైన దూషణలు
- అభివృద్ధి, ప్రజాసమస్యల చర్చ గాలికి
- అభ్యర్థులు ముగ్గురూ ముగ్గురే
- శ్రీహరి కుమార్తెగా కావ్యకు ఛాన్సు
- కడియానికి కలిసొచ్చిన పరిస్థితి
- ఉద్యమకారుడు మారపెల్లి
- అరూరి ముందు జాగ్రత్త?
- పరస్పర పరుషమైన విమర్శలు
- గాలికొదిలిన ప్రజాసమస్యలు



**తెలంగాణ అక్షర విజేత:**
నిన్నంతా ఒక్కటే .అలాయ్ భలాయ్ లూ ఆలింగనాలు చేసుకున్న మిత్రులు వారు ముగ్గురూ %గా %ఒకే పార్టీ బీఆర్ఎస్ లో కలిసిమెలిసి పనిచేశారు. పార్టీలో దళితులకు తగిన స్థానం కావాలంటూ మాట్లాడినవారే. తమ తమ అధికారం కోసం పార్టీలో తీవ్రంగా ప్రయత్నించిన వారే. కొద్ది రోజుల్లోనే స్థానభ్రంశం జరిగింది. వీరు వారయ్యారు వేర్వేరు పార్టీల్లో చేరిపోయారు. ఇప్పుడు ఒకరంటే ఒకరికి గిట్టని పరిస్థితి నెలకొంది.
పక్కలో బల్లెంలా మారిపోయి పరుషమైన పదజాలంతో విమర్శించుకుంటున్నారు. ముగ్గురూ మూడు పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు. వారే వరంగల్ లోక్ సభ అభ్యర్థులుగా బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు కడియం కావ్య, మారపల్లి సుధీర్ కుమార్, అరూరి రమేష్ లు. అధికారం కోసం ఎంతటి విమర్శలైనా చేసుకునే తాజా రాజకీయ పరిస్థితుల్లో దళిత సామాజిక వర్గమైనంత మాత్రానా, ఎంపీ అభ్యర్థులైనందున వేరుగా ఉంటారా? వడ్లగింజలదే బియ్యం గింజ అంటూ చమత్కరిస్తున్నారు. పరస్పరం తీవ్ర విమర్శలతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు.

## మోదీ, హిట్లర్ ఒక్కటే: కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

-మనం బ్రతకాలంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి



**అక్షర విజేత బెంగళూరు:**
కర్నాటకలో పార్ల మెంట్ ఎన్నికల ప్రచారం రోజురోజుకు పుంజుకుంటోంది. అధికార , ప్రతి పక్షాల మధ్య తీవ్ర వాగ్యుద్ధం చెలరేగుతోంది. శుక్రవారం రాత్రి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చామరాజు నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముసోలిని, హిట్లర్ విధానాలను ఎత్తి పడుతున్నాడన్నారు. మనందరం బతకి వుండాలంటే ముందు ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని తెలిపారు. మోదీని, బీజేపీని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నియంతలా వ్యవహరిస్తున్నాడన్నారు. ప్రజలన్నా, ప్రజాస్వామ్యమన్నా మోదీకి గిట్టదని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోదీకి హిట్లర్ పద్ధతులు, అతని ఆలోచనలు నచ్చాయని, హిట్లర్ పద్ధతులనే మోదీ అనుసరిస్తున్నాడని ఆరోపణలు చేశారు.
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి తప్పకుండా గెలుస్తుందన్నారు. ఎన్డీఏ కూటమి గెలవడం అసాధ్యమైన పని అని ఆయన జోష్యం చెప్పారు. కార్ణాటకలో కాంగ్రెస్ బలంగా ఉందని, ఇక్కడి ప్రజలకు కాంగ్రెస్‌పై పూర్తివిశ్వాసం, నమ్మకం ఉందన్నారు. 15 నుంచి 20 స్థానాలు ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సిద్ధరామయ్య వెల్లడించారు. రెండున్నర ఏళ్ల తరువాత కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ఉంటాడా లేక సిద్ధరామయ్యే కొనసాగుతారా అన్న అనుమానాలపై ఆయన మాట్లాడారు. రెండున్నరేళ్ల తరువాత కాంగ్రెస్ అధిస్టానం ఏం చెబుతే అదే చేస్తామని, సీఎం విషయంలో నేను సొంత నిర్ణయం తీసుకునే అవకాశం లేదన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగతంగా ఎవరు ఏది నిర్ణయించడం సాధ్యం కాదని ఆయన తేల్చి చెప్పారు.

## జైలులో నేతల బండారం బయట పెడుతా

-మరోసారి సుఖేశ్ చంద్రశేఖర్ లేఖాస్త్రం

**అక్షర విజేత :**



మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా తీహార్ జైలులో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్ రాసిన లేఖ సంచలనం రేపుతుంది. లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లు జైలులో సకల సదుపాయాలు పొందుతున్నారని లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. అధికార దుర్వినియోగంతో తీహార్ జైలులో నచ్చిన వారికి పోస్టింగ్ ఇచ్చారని, మాజీమంత్రి సత్యేంద్ర జైన్ తనకు సన్నిహితుడైన ధనుంజయ రావత్‌ను జైలు అధికారిగా నియమించుకున్నారని ఆరోపించారు. మూడు రోజుల నుంచి జైళ్ల శాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ అధికారుల ద్వారా నన్ను బెదిరిస్తున్నారని, దీనిపై స్టేట్మెంట్ ఇవ్వొద్దు అంటూ ఒత్తిడి చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. నన్ను ఎవరు బెదిరించినా నేను వెనక్కు తగ్గనని, మొత్తం నేతల బండారం బయటపెడతానని సుఖేశ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

## బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల లిస్ట్.. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ అవుట్

**అక్షర విజేత ముంబై:**
మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌ను లోక్‌సభ ఎన్నికలకు తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితా నుంచి బీజేపీ తొలగించింది. తమ పార్టీకి చెందిన నేతలు మాత్రమే స్టార్ క్యాంపెయినర్లుగా ఉండాలని, ఇతర పార్టీ నేతలు అవకాశం లేదంటూ మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాసిన లేఖ కారణంగా బీజేపీ ఈ నిర్ణయం తీసుకుంది. శివసేన, మహారాష్ట్ర బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఇతర పార్టీల నేతలు ఉన్నారు. శివసేన లిస్ట్‌లో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌లు స్టార్ క్యాంపెయినర్లుగా ఉండగా.. రాష్ట్ర బీజేపీ జాబితాలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలే ఉన్నారు. అయితే అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు సీఈసీ లేఖ రాశారు. అదే పార్టీకి చెందిన వాళ్లే స్టార్ క్యాంపెయినర్లుగా ఉండాలని చెబుతూ.. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950ని ఉదహరించారు. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 40 మందిని స్టార్ క్యాంపెయినర్లుగా పేర్కొంటూ సవరించిన జాబితాను బీజేపీ భారత ఎన్నికల సంఘానికి సమర్పించింది.



అక్షర విజేత



# రాహుల్ రెండుచోట్ల పోటీ

వయనాడ్‌లో రెండో విడతలో పోలింగ్ జరగనుంది. ఐదో విడతలో అమేథిలో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 26న వయనాడ్‌లో పోలింగ్ జరగనుండగా..24తో ప్రచారం ముగుస్తుంది. ఆ తర్వాత అమేథిలోనూ రాహుల్ నామినేషన్ దాఖలు చేస్తారని కాంగ్రెస్ వర్గాల సమాచారం. ఓటమి భయంతో పారిపోయారని బీజేపీ విమర్శలు చేస్తుండటంతో కాంగ్రెస్ అగ్రనేత తన నిర్ణయాన్ని మార్చుకున్నారనే ప్రచారం జరుగుతోంది.

**తప్పుడు ప్రచారానికి గట్టి జవాబు కోసమేనా..?**

రెండు చోట్ల పోటీ అంశంపై కాంగ్రెస్ అంతర్గత సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ తాను భయపడే వ్యక్తిని కాదని, వ్యక్తిగత కారణాలతోనే అమేథిలో పోటీ చేయడంలేదనే విషయాన్ని స్పష్టం చేశారట. కానీ బీజేపీ భయంతో పారిపోయినట్లు మాట్లాడుతున్నారని, దీంతో ఉత్తర భారతంలో నెగిటివ్ ప్రచారం ప్రజల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని, సంప్రదాయ సీటు కావడంతో తాను ఈ విషయంలో పునరాలోచిస్తానని రాహుల్ చెప్పినట్లు తెలుస్తోంది. తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారానికి సరైన సమాధానం ఇస్తానని రాహుల్ చెప్పారట.

మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని అమేథి నుంచి రాహుల్ పోటీ చేసే అవకాశం ఉందని యూపీ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వయనాడ్‌లో పోలింగ్‌కు ముందు ఈ విషయాన్ని ప్రకటిస్తే అక్కడ గెలుపుపై ప్రభావం చూపించే అవకాశం ఉండటంతోనే రాహుల్ ఈ విషయంపై స్పష్టమైన ప్రకటన చేయనట్లు తెలుస్తోంది. అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ పోటీ చేస్తున్నారు. రాహుల్ గాంధీ అమేథీ నుంచి పోటీ చేస్తే%ా% వీరిద్దరి మధ్య గట్టి పోటీ ఉండే అవకాశం ఉంది. స్మృతి ఇరానీ అమేథీలో ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించారు.

# ఐశ్వర్య.. తొలి ట్రాన్స్‌జెండర్ సివిల్ సర్వెంట్

**అక్షర విజేత :**
ఆమె పుట్టుకతోనే మగ.. కానీ అన్ని ఆడ లక్షణాలే. ఇంట్లో నుంచి మొదలుకుంటే.. విద్యాలయాల వరకు అందరూ ఆమెను అవమానించిన వాళ్లే.. హేళన చేసిన వాళ్లే. చివరకు కన్న తండ్రి కూడా ఆమెను పట్టించుకోలేదు. ఈ అవమానాలు, అవహేళనలు, చీత్కారాలతో నిత్యం బాధలు అనుభవించిన ఆమె.. తొలి ట్రాన్స్‌జెండర్ సివిల్ సర్వెంట్‌గా నిలిచింది. ఆమెనే ఐశ్వర్య రుతుపర్ణ ప్రధాన్. ప్రస్తుతం ఆమె ఒడిశా ఫైనాన్షియల్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**ఎవరీ ఐశ్వర్య రుతుపర్ణ ప్రధాన్ :**
ఒడిశా కందమాల్ జిల్లాలోని కతిబగేరి గ్రామంలో ఐశ్వర్య జన్మించారు. ఆమె అసలు పేరు రతీకాంత. అయితే ఆమె అబ్బాయిలా పుట్టినప్పటికీ అన్ని ఆడ లక్షణాలే. దీంతో కుటుంబ సభ్యులతో పాటు బయటి సమాజం నుంచి ఆమెకు అనేక అవమానాలు ఎదురయ్యాయి. ఆరో తరగతిలో ఉన్నప్పుడు అందరి వేధింపులు భరించలేక తాను ఆడ అని గట్టిగా అందరికీ తెలిసేలా చెప్పింది. అక్కడితో ఆమెకు వేధింపులు ఆగుతాయనుకుంది. కానీ అది జరగలేదు. యూనివర్సిటీలోనూ ఐశ్వర్యను ర్యాగింగ్ చేశారు. అలాంటి వాటికి ఆమె భయపడలేదు. ఉత్కల్ యూనివర్సిటీ నుంచి మాస్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తి చేశారు. మాస్టర్స్ డిగ్రీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పట్టా పుచ్చుకున్నారు. జర్నలిజంలో పీజీ డిప్లొమా కోర్సు కూడా పూర్తి చేశారు. ఒడిశా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో చేరే కంటే ముందు ఆమె సిండికేట్ బ్యాంకులో పని చేశారు. ఐశ్వర్య జర్నీలో ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉన్నది భూమిక. భూమిక ఐశ్వర్య చిన్నపట్నుంచి ఫ్రెండ్స్. ఇద్దరికి ఒకే స్కూల్. ఇక ఐశ్వర్యను వేధింపులకు గురి చేసినప్పుడు భూమిక ధైర్యాన్నిచ్చేంది. ఒకానొక దశలో ఐశ్వర్య స్కూల్ మానేయాలనుకుంది. కానీ భూమిక చెప్పిన ధైర్యంతో, అన్ని అవాంతరాలను ఎదుర్కొని ఐశ్వర్య ముందుకు కదిలింది. తన చదువును కొనసాగించింది. చివరకు ఒడిశా సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. భూమికకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఐశ్వర్య తెలిపారు.

# నిన్న ఒక్కటే.. ఇప్పుడు పక్కలో బల్లెం

**అభ్యర్థులు ముగ్గురూ ముగ్గురే**
వరంగల్ ఎంపీ అభ్యర్థులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు ముగ్గురు ముగ్గురే. మారపల్లి సుధీర్ కుమార్, అరూరి రమేష్, కడియం కావ్య బీఆర్ఎస్ పార్టీలు కలిసున్నవారే. కావ్య పార్టీలో ప్రత్యక్షంగా భాగస్వామ్యంకానప్పటికీ శ్రీహరి బిడ్డగా దశాబ్దకాలంగా ఒకరికొకరు సుపరిచితులే. సుధీర్ కుమార్ తొలి నుంచి బీఆర్ఎస్ లో పనిచేస్తుండగా అరూరి రమేష్ 2004 ఎన్నికల తర్వాత కొంతకాలానికి పీఆర్పీ నుంచి బీఆర్ఎస్ లో చేరారు. మొన్నటి వరకూబీఆర్ఎస్ పార్టీతో ఉన్నారు.

**శ్రీహరి కుమార్తెగా కావ్యకు ఛాన్సు**
సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ తో పాటు సీనియర్ నాయకులు అరూరి రమేష్ తదితరులనుకాదని కడియం కావ్యను ముందుగా బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేస్తే, ఆ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని కాలదన్ని కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి ఎంపీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కావ్య తన కంటే తన తండ్రి కడియం శ్రీహరి కుమార్తెగా జనానికి పరిచయం. కడియం ఫౌండేషన్ పేరుతో చేపట్టిన కార్యక్రమాల ద్వారా ఆమె పేరు కొంత పరిచయం.

ఎన్నడూ ప్రత్యక్షంగా రాజకీయ కార్యకలాపాలు చేపట్టలేదు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కావ్యను ప్రకటించినప్పుడు ఆమెకు పార్టీలో ప్రాథమిక సభ్యత్వం కూడాలేదు. కేవలం కడియం శ్రీహరి కుమార్తెగానే ఈ అవకాశం లభించిందనండంలో సందేహంలేదు. తాజా రాజకీయ పరిస్థితులను లోతుగా పరిశీలిస్తే కడియం శ్రీహరి పార్టీ ఫిరాయించకుండా ఉండేందుకు కావ్యకు బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేసిందనడం సమంజసంగా ఉంటోంది.

**కడియానికి కలిసొచ్చిన పరిస్థితి**
ఐదేళ్ళుగా తన బిడ్డ కావ్యను రాజకీయవారసురాలిగా రంగ ప్రవేశం చేయించేందుకు కడియం శ్రీహరి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ముందుగా స్టేషన్ ఘన్ పూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీలో నిలపాలని భావించినప్పటికీ స్థానిక రాజకీయ పరిస్థితుల కారణంగా సాధ్యంకాలేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఎమ్మెల్యేగా శ్రీహరి గెలుపొందారు. అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 63 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొంది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

కానీ, ఇటీవల బీఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామంటూ, కాంగ్రెస్ లోని అంతర్గత విభేదాలతో కూలిపోతోందని, తాము అధికారంలోకి వస్తామంటూ ఓటమిపాలైన పార్టీలు అనైతిక ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఎన్నికల్లో ఫిరాయింపుల గురించి ఎన్నో నీతులు చెప్పిన కాంగ్రెస్ పార్టీ, సమయం రాగానే ప్లేట్ ఫిరాయించి ఫిరాయింపులకు తెరతీసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఈ క్రమంలో ఎమ్మెల్యేగా ఉన్న కడియం శ్రీహరి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన కావ్య ఆ పార్టీని తిరస్కరించి కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారు. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ తన బిడ్డ విజయానికి సరైన పార్టీగా కడియం భావించారు. ఈ విషయాన్ని ఆయన ప్రకటించారు. వరంగల్ ఎంపీ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కడియం మినహా అందరూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. దీంతో తాను కూడా కాంగ్రెస్ లో చేరితే కాంగ్రెస్ బలం ఏకపక్షంగా మారి తన బిడ్డ గెలుపు సులువవుతుందని భావించి పార్టీ మారారు.

**ఉద్యమకారుడు మారపెల్లి**
మారపెల్లి సుధీర్ కుమార్ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమకాలంలో ముందున్నారు. ఆయనను గుర్తించి హనుమకొండ జడ్పీ చైర్మన్ గా అవకాశం కల్పించారు. ముందు నుంచి పార్టీకి, కేసీఆర్ కు విధేయుడిగా ఉన్నారు. పార్టీని ఇబ్బందులు పెట్టిన సందర్భంలేదు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. విద్యావంతుడు. జడ్పీ చైర్మన్ గా సుపరిచితుడైనందున ప్రస్తుత ప్రత్యేక పరిస్థితుల్లో కేసీఆర్ మారపల్లి వైపు మొగ్గుచూపారు. మారపల్లికి టికెట్ ఇవ్వడం వల్ల ఉద్యమకారులను గౌరవించినట్లవుతోందని భావించారు. పార్టీకి విధేయుడిగా ఉన్నారు.

తాజా పరిస్థితుల్లో పార్టీలో టికెట్ ఆశించిన వారితో పోల్చితే మారపల్లి బెటర్ కావడమే కాకుండా ఇతరుల విమర్శలకు తావు లేదంటున్నారు. ప్రత్యర్థులుగా కాంగ్రెస్ నుంచి కావ్య, బీజేపీ నుంచి అరూరి రమేష్ తమ పార్టీ నుంచి వెళ్ళడంతో కేడర్ ఆగ్రహంతో ఉన్నారు. ఈ సెంటిమెంట్ పనిచేయాలంటే ఉద్యమకారుడనే బ్రాండ్ ఉపయోగపడుతోందని భావిస్తున్నారు. పైగా రాజయ్య పార్టీకి రాజీనామా చేసినందున ఆయనకు టికెట్ ఇస్తే పార్టీని కాదన్న వ్యక్తిని పిలిచి అవకాశం ఇచ్చారనే చర్చ జరుగుతోందని, సుధీర్ ఉండగా ఇతరుల వైపు మొగ్గుచూపడమెందుకనే భావనతో ఈ నిర్ణయం చేసినట్లు సమాచారం.

**అరూరి ముందు జాగ్రత్త?**
అరూరి రమేష్ ముందు జాగ్రత్తగా బీజేపిలో చేరారని చర్చించుకుంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యేగా మూడవసారి పోటీచేసి ఓటమిపాలయ్యారు. రమేష్ బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా కూడా ఉన్నారు. బీఆర్ఎస్ లో కేటీఆర్, హరీష్ లతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఓటమి తర్వాత రమేష్ పార్టీ మారుతారనే ఊహాగానాలు వెలువడ్డాయి. వీటిని రమేష్ కొట్టిపారేశారు. కానీ, కొద్ది రోజులకే ఆయన బీజేపీలో చేరుతున్నారనే సమాచారం రావడంతో చివరి నిమిషంలో బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయన పార్టీ వీడకుండా కట్టడిచేసే ప్రయత్నం చేపట్టారు.

అధినేత కేసీఆర్ స్వయంగా అరూరితో మంతనాలు జరిపారు. వారి వద్ద తలూపి తర్వాత బీజేపీలో చేరిపోయారు. బీజేపీ ఆయనకు ఎంపీ అభ్యర్థిగా ఆఫర్ ఇచ్చింది. అరూరి బీజేపీలో చేరడం వల్ల గతంలో ఆయన పై వచ్చిన భూ కబ్జాలు, అవినీతి ఆరోపణల నుంచి రక్షణ లభిస్తుందనే అభిప్రాయం ఉంది. వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భారీగా భూ కబ్జాలకు పాల్పడ్డారనే విమర్శలు స్వంత పార్టీ నేతలే కాకుండా విపక్షాల నుంచి వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఆయన ఓటమికి ఇదొక కారణమనే చర్చ ఉంది. బీజేపీకి కూడా సరైన అభ్యర్థి లేక పోవడం, ఆర్థిక బలం, మాదిగ సామాజిక వర్గం, మాజీ ఎమ్మెల్యే కావడంతో బీజేపి గాలం వేసినట్లు చెబుతున్నారు.

**పరస్పర పరుషమైన విమర్శలు**
నిన్నటి వరకు ముగ్గురు బీఆర్ఎస్ లో కలిసి ఉండి ప్రస్తుతం పార్టీలు మారడంతో ఒకరిపై ఒకరు పరుషమైన విమర్శలు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కొద్ది రోజుల ముందు కడియం శ్రీహరి బీఆర్ఎస్ చేరారు. పార్టీలో చేరిన కొద్ది కాలానికే వరంగల్ ఎంపీగా, డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా అవకాశం పొందారు. ఎంతో మంది దళితనాయకుల అవకాశాలను కడియం లాక్కున్నారని మారపల్లి మీడియా సమావేశంలో విమర్శలు చేశారు. ఉద్యమంలో కష్టాలు, నష్టాలు తాము అనుభవిస్తే పదవులు కడియం అనుభవించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డకు ఎంపీ అవకాశం కల్పించినా, పార్టీకి ద్రోహం చేశారని విమర్శించారు. కావ్య పార్టీకి ఏం చేసిందని ప్రశ్నించారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యేగా అరూరి రమేష్ కు మూడు పర్యాయాలు పార్టీ అవకాశం కల్పించిందని మారపెల్లి అన్నారు. అధికారంలో ఉన్నంత కాలం పార్టీలో ఉండి ఇప్పుడు అవకాశవాదంతో బీజేపిలో చేరారని విమర్శించారు. అనేక ఆరోపణలొచ్చినా పార్టీ అండగా నిలిచినా పార్టీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఇదిలాఉండగా అరూరి రమేష్ మాత్రం కడియం పైన విరుచుకపడుతున్నారు. కడియం స్వార్థపరుడని, మాదిగలను అణచివేశారని, మొన్నటి ఎన్నికల్లో తన ఓటమికి పనిచేశారని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి మాదిగలు వెళ్ళిపోయేందుకు కడియం కారణమంటూ ఆరోపించారు. రాజయ్య, పసునూరి, తాను కడియం వల్ల పార్టీ వీడినట్లు విమర్శించారు. కడియం కావ్య స్థానికురాలు కాదంటూ మహ్మద్ కావ్య, గుంటూరు అంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. వీటన్నింటిపై కడియం శ్రీహరి, కావ్య తీవ్రంగా ప్రతిస్పందించారు. మారపల్లి పై ఏ విమర్శలు చేయకున్నా అరూరి రమేష్ పై విరుచుకపడ్డారు. నీ భూకబ్జాలు%ా%మండలానికో గెస్ట్ హౌజ్ ల వ్యవహారం తెలిసి ప్రజలు ఓడించారని ఫైరయ్యారు. నిన్ను కాంట్రాక్టర్ చేసిందేనేనంటూ చెప్పారు.

**గాలికొదిలిన ప్రజాసమస్యలు**
పరస్పర విమర్శలతో ప్రచారానికి ముందే రాజకీయం వేడెక్కింది. రాబోయే రోజుల్లో ముగ్గురు మధ్య మాటల తూటాలు పేలనున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ అభ్యర్థి కావ్య, కడియం ల-క్ష్యంగా బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. వీటిని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉండగా ఈ ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు గాలికొదిలేసి పరస్పర రాజకీయ విమర్శలు, వ్యక్తిగత మైన దూషణలతో ప్రచారాన్ని ప్రారంభించారు. చేసిన అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు, పార్టీ ఫిరాయింపుల పై విమర్శలు చేసుకుంటూ పరిస్థితిని మరింత దిగజారుస్తున్నారు.

కులం, మతాంతర వివాహాన్ని సైతం తమ రాజకీయ ప్రయోజనాల కోసం ముగ్గురూ దళితులుగా ఉంటూ పరస్పరం తీవ్రంగా విమర్శించుకోవడం జుగుప్సాకరంగా మారిందంటున్నారు. ఈ మధ్యలో ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ కాంగ్రెస్, బీఆర్ఎస్ ను విమర్శిస్తూ బీజేపీకి మద్ధతునందించాలంటున్నారు. కడియం లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. కడియం మాదిగల ద్రోహి అంటే దీనికి కడియం అంతే ఘాటుగా ప్రతిస్పందిస్తూ కృష్ణ మాదిగను నమ్మేవారులేరన్నారు

# అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల దాడులు

- జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు
- 38 కేసులు నమోదు
- సీజ్ చేసిన డబ్బులు,1,21,27,120/-
- 490 డాక్యుమెంట్లు స్వాధీనం.
- 13 కేజీల సిల్వర్
- 70 తులాల బంగారు ఆభరణాలు
- సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలి.
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్.,



**అక్షరవిజేత,గజ్వేల్ :**
జిల్లాలో అనుమతులు లేకుండా, అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ ల గా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ వడ్డీ వ్యాపారాం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న 38 కేసులు నమోదు, సీజ్ చేసిన డబ్బులు,1,21,27,120/-490 డాక్యుమెంట్లు స్వాధీనం.,13 కేజీల సిల్వర్, 70 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర ఆర్థిక పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు , అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి తమ కుటుంబాలను విచ్ఛిన్నం చేసి ఇబ్బందులకు గురి చేయవద్దు సూచించారు.

ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100, సమాచారం ఇవ్వొచ్చు అలాగే స్థానిక పోలీసు వారికి , లేదా డయల్100 కు పిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి ప్రజలకు బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలను నిర్వహించే వారిపై ఉక్కు పాదంతో అణచివేస్తామని తెలిపారు. చట్టాన్ని గౌరవించే వారిని మేము కూడా గౌరవిస్తామని తెలిపారు. అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ %=దీ×% నియమ నిబందనలు,తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబందనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# రేపు ఢిల్లీకి కేటీఆర్.. కవితను కలిసేందుకే హస్తినకు



**అక్షరవిజేత :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. ఆయన తన సోదరి కవితను కలిసేందుకు ఢిల్లీకి వెళుతున్నారు. సీబీఐ కార్యాలయంలో కవితను కేటీఆర్ కలిసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కవిత అరెస్టయి దాదాపు నెల రోజులు కావస్తుండటంతో ఆమెతో భేటీ అయి కుటుంబ విషయాలను చర్చించనున్నారు. సీబీఐ కస్టడీలోకి... బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేటి నుంచి సీబీఐ కస్టడీలో విచారణను ఎదుర్కొననున్నారు. మూడు రోజుల పాటు కవితను సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో నేటి నుంచి ఆమె సీబీఐ ప్రధాన కార్యాలయంలోనే ఉండనున్నారు. అందుకోసమే కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కవితను కలుస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ మృతి

**కొల్చారం, అక్షర విజేత :**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన పర్వీన్ బేగం రెండు కాళ్లు పనిచేయకపోవడంతో మెదక్ వైపు వెళ్తుండగా శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఆమెను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలి వయసు (50) భర్త సయ్యద్ పాష ఫిర్యాదు మేరకు కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల దృశ్యా కేంద్ర బలగాల కవాతు



**మునగాల ఏప్రిల్ 13 ( అక్షర విజేత) :**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మునగాల మండల కేంద్రంతో పాటు అత్యంత సమస్యాత్మక గ్రామాలైన ఆకుపాముల, తాడువాయి గ్రామాలలో మునగాల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. రామకృష్ణారెడ్డి ,మునగాల మండల ఎస్సై వి.అంజిరెడ్డి ల ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో (ఫ్లాగ్ మార్చ్) కవాతు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కిసాన్ మండల అధ్యక్షుడు గా కోట్ల శ్రీకాంత్రెడ్డి



**అక్షర విజేత దేవరకద్ర :**
దేవరకద్ర కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా గోపన్ పల్లి గ్రామానికి చెందిన కోట్ల శ్రీకాంత్ రెడ్డి నీ దేవరకద్ర ఎంఎల్ఏ జి.మధుసూధన్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి నియమించడం జరిగింది,ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఎంఎల్ఏ నాగిరెడ్డి ,అంజల్ రెడ్డి అరవింద్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి కిషన్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# కసాబ్ గలిలో ఆరుగురు పేకాటరాయుళ్ళ అరెస్ట్

**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పేకాట స్థావరంపై టూ టౌన్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు కసాబ్ గల్లి లో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు రెండవ టౌన్ ఎస్ఐ రాము తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్ల ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ: 19,500/- నగదు, ఐదు సెల్ ఫోన్ లు, పేక ముక్కలను స్వాధీన పరుచుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాము పేర్కొన్నారు.

# రెబ్బెనలు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
శనివారం రోజు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గం లోని రెబ్బేన మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ భారీ మెజారిటీ తో గెలిపించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క తో కలిసి ప్రచారం చేసిన డిసిసి అధ్యక్షులు విశ్వప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ ఈ కార్యక్రమం లో పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతులను గోసపెట్టిన బీజేపీ, బీఆర్ఎస్ లు

**- పదేళ్లుగా రైతులను పట్టించుకోని బీజేపీ, బీఆర్ఎస్ లు**
**- చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**
**-ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఎం నరేందర్ రెడ్డి**







**అక్షర విజేత, తాండూర్ :**
తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని యువ ప్రధాని చేయడమే ముఖ్య లక్ష్యం చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి ఎం నరేందర్ రెడ్డి అన్నారు. తాండూర్ నియోజకవర్గం శనివారం ముఖ్యఅతిథిగా సీఎం సలహాదారుడు చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఎం నరేందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, అరవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ కల్వ సుజాత, ఇంచార్జ్ సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు . చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఏం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గెలుపు కొరకు తోడ్పడుదామని ఇతరుల టిఆర్ఎస్, బిజెపి పార్టీ ల కల్లోబోలు మాటలు నమ్మకుండా అస్సాం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేంద్రం రాష్ట్ర ఎన్నికల హామీలు చేస్తామని అన్నారు. అభివృద్ధి చేయాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని పార్లమెంట్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నియోజకవర్గం పరిధిలో మన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నిలబెట్టుతామని చెవెళ్లే పార్లమెంట్ ఇంచార్జ్ ఎం నరేందర్ రెడ్డి అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని హైదరాబాద్ రోడ్డు జిపిఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు . తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు మెజార్టీతో నన్ను ఆశీర్వదించి గెలిపించారో, అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి సైతం భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి బూత్ లలో గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి తీసుకొచ్చారని ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసే ఆయా బూత్ లలో ఎవరు అధికంగా మెజార్టీ తీసుకువస్తారో వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెండుగా అవకాశాలు ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో పాలించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన బిజెపి 10 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాలు ఆరు లక్షలు మాత్రమేనని స్వయంగా ప్రధాని పార్లమెంటు లో తెలిపారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు నల్లదనాన్ని తీసుకొని వచ్చి వేస్తానన్న ప్రధాన మోడీ పదేళ్లలో ఏ ఒక్క పేదవాడి అకౌంట్లో రూపాయి వేయలేదని అన్నారు. ఇలాంటి మాయమాటలు చెప్పి అధికార గద్దెనెక్కిన బిజెపి పార్టీకి ఓటు వేద్దామా ఆలోచించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని బిజెపి ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి వేస్తుందని మరోసారి అవకాశం ఇస్తే పూర్తిగా దేశాన్ని తాకట్టుపెట్టే పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల పక్షాన నిరసనలు తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులను పట్టించుకోకుండా అనేక సమస్యలకు గురిచేసిన బిజెపి బీఆర్ఎస్ లను ఓడించాలని రైతుల పక్షపాతి కాంగ్రెస్ కు ఓటు వేయాలని ఆయన కోరారు . ఆర్యవైశ్య కార్పొరేషన్ కల్వ సుజాత మాట్లాడుతూ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో పిలుపునిచ్చారు. అందరి అభిమాన నాయకుడు అదేవిధంగా ఉత్సాహవంతుడు, ఆయన ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని, అది గమనించిన కాంగ్రెస్ అధిష్టానం చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డి అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని యువతకు మహిళలకు ఉపాధి కల్పించాలనే అతిపెద్ద ఆశయంతో రంజిత్ రెడ్డి ముందుకు వచ్చారని పేర్కొన్నారు . డిసిసిబి జిల్లా డైరెక్టర్ రవి గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని, ఎంపీగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆయన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులను కార్యకర్తలను ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో ఎం నరేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ రవి గౌడ్, సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షులు మేఘనాథ్ గౌడ్, శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు . అనంతరం నరేందర్ రెడ్డి పిలుపుమేరకు పార్లమెంట్ పరిధిలో అస్సాం గెలుపు జోష్ తీసుకోవచ్చానని అందరం సైనికుల పనిచేయాలని అభ్యర్థి గెలుపు పూర్తి చేసామని ఈ కార్యక్రమం నేతలు కార్యకర్తలు ఉన్నారు .

# సహకార ఆంజనేయస్వామి ఆలయంలో సన్నిధిలో భక్తుల సందడి.



**అక్షర విజేత, శివంపేట.**
శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

**-మండల అధ్యక్షులు కేతపాగ సుధాకర్**

**అక్షర విజేత చిన్నంబావి :**



చిన్నంబావి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కేతపాగ సుధాకర్ పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించి విద్య,ఉద్యోగ,ఆర్థిక రంగాలలో అనగారిన వర్గాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్లలో మరియు వివిధ గ్రామాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల శ్రీనివాస్,నాయకులు,చారకొండ బాబు పి.తిరుపతయ్య,టీ. కురుమయ్య, పి.వెంకటేష్ ,బి.కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పొన్నం శ్రీనివాస్ నియామకం..



**అక్షర విజేత: చిగురుమామిడి :**
భారతీయ జనత పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పొన్నం శ్రీనివాస్ ను నియామిస్తూ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణరెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు.నియామాకం పత్రం అందజేసిన అనంతరం బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శ్రీనివాస్ ను అభినందించారు. పార్టీ అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని,రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని వారికి పిలుపునిచ్చారు.తన నియామాకానికి కృషి చేసిన పార్టీ శ్రేణులందరికి శ్రీనివాస్ ధన్యావాదాలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, బండి సంజయ్ కుమార్ గెలుపుకోసం నిరంతరం సైనికుడీలా పని చేస్తానని శ్రీనివాస్ చెప్పారు.పొన్నం శ్రీనివాస్ ను జిల్లా అధికారప్రతినిధిగా నియామించటం పట్ల పలువురు పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తు శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

# ముత్యంపేట్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తానడం ఒక నాటకం

**-బిఆర్ఎస్ నిజామబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**అక్షర విజేత, రాయికల్:**
రాయికల్ పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణ మండల ముఖ్య కార్యకర్తల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బి .ఆర్. ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రభుత్వమే నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి గెలిచిన తర్వాత షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. అప్పుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ కమిటీ మెంబర్ గా ఉన్నారు, మూత పడడానికి కారణాలు ఏమిటి అనే విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డి చెప్పాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల వాగ్దానాలు చెప్పి గెలిచారాన్నారు. రైతుల రుణమాఫీ ఏమైందని, నన్ను గెలిపిస్తేరాయికల్ మండలంలో పోడు భూముల సమస్య తీరుస్తానని, మండలంలోని బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జిని నిర్మిస్తామని అందరికి అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు.జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ కురువృద్ధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి జగిత్యాలను ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని, కాంగ్రెస్ నాయకులకు పదవి లేకుండా కూడా ఒక రోజైనా గడవదని ఒక పదవి పోతే ఇంకొక పదవి అది పోతేఇంకొకటి అనే విధంగా ఉందని కానీ అభివృద్ధి శూన్యమని ఆమె తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ముత్యంపేట్ సుగర్ ఫ్యాక్టరీ ఒక డ్రామా అని ఫ్యాక్టరీ చుట్టూ రైతులను తింపి ఇదిగో తెరిపిస్తాం అదిగో తెరిపిస్తాం అంటూ రైతులను మోసం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధుతో పాటు బోనస్ కూడా ఇస్తానన్న వాగ్దానం ఏమైందన్నారు.మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపు రెడ్డి మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు అకాల వర్షాలు, ధాన్యం కొనుగోలు, గన్ని సంచుల తదితర అంశాలపై ఒక నెల ముందుగానే రివ్యూ చేసేవారు కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయట్లేదని, నాలుగు నెలల్లోనే ప్రజలలో మార్పు మొదలైందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వచ్చిందన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు జరిపితే కాంగ్రెస్ నియమాకాలు మాత్రమే చేపట్టిందని, నియమకాలు చేసిన తర్వాత కూడా ఎవరికి ఎక్కడ పోస్టు



ఇప్పటివరకు డిక్లేర్ చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలుసునని 3900 కోట్ల రూ : ల రుణాలను మాఫీ చేసింది కేసీఆర్ ప్రభుత్వంమేనని, తొంబర్రావుపేట్ వద్ద తూము ఏర్పాటు చేసి నేడు బోర్నపెల్లి గ్రామం వరకు నీరు వచ్చేటట్టు చేశామని తెలిపారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గతంలో సర్పంచ్ గా , ఎంపీపీగా,నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పదవులు చేసిన సీనియర్ నాయకులు మన నిజామాబాద్ ఎంపీగా గోవర్ధన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవి గౌడ్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు జెడ్పిటిసి అశ్విని జాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ మునిసిపల్ వైస్ చైర్మన్, ఫ్యాక్స్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్లు, పార్టీమహిళా మండల అధ్యక్షులు, పార్టీ తాజా మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**-జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

# ఆర్థిక సహాయం అందజేత



**అక్షర విజేత మందమర్రి :**
పట్టణంలోని మూడవ జూన్లోని మేకల శ్రీనివాస్, రాగూర్ ప్రతాప్ సింగ్ మరియు కల్వల శ్రీనివాసులు గత కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వీరి విషయం తెలుసుకున్న పట్టణ మిత్ర బృందం శనివారం వల్ల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అంతేగాక రాబోయే రోజుల్లో వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణమిత్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**-పాల్గొన్న ముఖ్య నాయకులు**



**అక్షర విజేత మరికల్/ధన్వాడ :**
పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో వైఎస్ క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నారాయణ పేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఎస్. రాజేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది, ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ ,లక్ష్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్లు,చిట్టెం రాంమోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మాట్లాడుతూ ఈ మహబూబ్నగర్ ఎంపీ ఎన్నికల్లో మన్నే శ్రీనివాస్ రెడ్డి కి భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకులు పనిచేయాలని వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో,ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువకులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర విజేత కథనానికి స్పందన..!!



**-మరుగుదొడ్ల పైప్ లైన్ లీకేజ్ పై స్పందించిన వైద్య అధికారులు**

**అక్షర విజేత వీపనగండ్ల :**
వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్డి పైప్ లైన్ లీకేజ్ కావడంతో చుట్టుపక్క కాలనీ వాసులకు దుర్వాసన రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు వడ్డే బీచుపల్లి "అక్షర విజేత" రిపోర్టర్ శశిధర్ గౌడ్ ని సంప్రదించగా మరుగుదొడ్డి పైప్ లైన్ లీకేజ్ పై కథనం రాయడంతో ఉన్నత వైద్య అధికారులు వెంటనే స్పందించి మరుగుదొడ్డి లీకేజీ పైపులను మరమతు చేయడం జరిగింది. వైద్య ఉన్నత అధికారులు వెంటనే స్పందించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి మరుగుదొడ్డి పైప్ లైన్ లీకేజీని మరమతను చేయడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక సాయం అందజేత



**అక్షర విజేత చిగురుమామిడి :**
మిత్రుని కోసం మేమున్నామంటూ ఓ బాల్య మిత్రునికి ఆర్థిక సాయం అందించారు చిన్న నాటి బాల్య మిత్రులు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన బోయిని శివకుమార్ (40) గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆసుపత్రి పాలు కావడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని తెలుసుకున్న రేకొండ 1996-97 పదవతరగతి బాల్యమిత్రులు శనివారం శివకుమార్ కు 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తీగల ఆంజయ్య , తాట్ల తిరుపతి, తమ్మిశెట్టి రాములు, తీగల చంద్రమౌళి, చెంజర్ల తిరుపతి, కె. మధు, నాంపల్లి మురళి, మెడవేణి రమేష్,కొవ్వూర తిరుపతి రెడ్డి, వంకర్ల శ్రీనివాస్,ఎగ్గిడి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ ,మండల అనిల్, అప్పాల సదానందం ఎరుకొండ రాజు, మోర తిరుమల, అందె సరస్వతి,రాజ్యలక్ష్మి, తిరుమల, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేష్ నియమకం



**అక్షర విజేత కొండపాక :**
శనివారం గజ్వేల్ లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి చేతుల మీదుగా కొయ్యాడ వెంకటేష్ ను కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామక పత్రం అందజేయడం జరిగింది . నాపై నమ్మకం ఉంచి కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం పట్ల నాకు చాలా సంతోషంగా ఉంది. నాపై మరింత బాధ్యత పెట్టారు నా నియామకం పట్ల సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మరియు మండల.యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బట్ట పర్శరాములు. ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొమ్ము మల్లికార్జున్, సీనియర్ చిరంజీవి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కొండపాక మాడల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగు ప్రభాస్, దుద్దెడ గ్రామ ప్రెసిడెంట్ అఖిల్, భాను ప్రకాష్, వెలికట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు పెరుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు అమ్ముల కిషన్, మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అరిఫ్, %చీూఖ×% మండల అధ్యక్షుడు త్రినేష్, సిద్ధులు, బిసి సెల్ అధ్యక్షుడు కొమురవెల్లి శీను, దర్గా గ్రామ అధ్యక్షుడు శేఖర్, ఉపసర్పంచ్ రమేష్,బాబు కనకమల్లు రాజు, ధర్మరాజు మహేష్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మాత్తుగా తనిఖీ



**అక్షర విజేత మరిపెడ :**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ కళావతి బాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రి లో ఉన్న రికార్డు లు, ల్యాబ్ మరియు పార్మసీ పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో మాట్లాడి వారి వివరాలు తెలిసికున్నారు. అదేవిదంగా వేసవి కాలం లో వడదెబ్బ తగిలి వచ్చిన పేషెంట్స్ తక్షణమే స్పందించి వైద్యం అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు.గ్రామాలలో వడ దెబ్బ పై అవగాహనా కల్పించల్లన్నారు.ఈ కార్యక్రమం లో డీప్యూటి డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీష, వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతరాణి, సూపెర్వైసోర్స్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు సాధన సమితి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం అవగాహన సదస్సు కార్యక్రమం

**అక్షరవిజేత, దేవరకొండ :**



స్థానిక దేవరకొండ పెన్షనర్స్ భవనంలో సర్వ సభ సమావేశం ఈనెల 14వ తేదీన ఆదివారం ఉదయం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి పూర్వ తెలుగు రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ సమితి ముఖ్య సలహాదారులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పాల్గొంటారు. నల్లగొండ జిల్లాలోని ప్రతి సభ్యుడు తప్పక సకాలంలో హాజరు కావలసిందిగా మనవి చేస్తున్నాను. సమావేశానికి ముందు అంబేద్కర్ జయంతి కార్యక్రమం చేయబడును.ఇట్టి సమావేశంలో సమాచార హక్కు చట్టంపై మాజీ ప్రధాన సమాచార హక్కు కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పూర్తి అవగాహన కల్పిస్తారు కాబట్టి దేవరకొండ నియోజవర్గం పెద్దవాళ్లు,మిత్రులు, ఆర్టిఐ కార్యకర్తలు దయచేసి తప్పకుండా పాల్గొనవలసిందిగా కోరుతున్నాం

## భక్తి శ్రద్ధలతో ఏకదశ హనుమాన్ దీక్షలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలం కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయంలో శనివారం సుమారు 350 మంది భక్తులు ఏకాదశ దీక్ష మాలధారణ దీక్షలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వొజ్జల శిరీష్ శర్మ, మహేష్ శర్మ, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష నియమాలు వివరించారు ఈ కార్యక్రమంలో అలయకమిటి అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి గుండ వెంకన్న తదితరులున్నారు .

## కొమురంభీం జిల్లాలో అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వడ్డీ, చీటీ వ్యాపారులతో పాటు ఏజెంట్లు ఇళ్లు, షాపుల్లో శనివారం ఉదయం నుంచి పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని వడ్డీ వ్యాపారం చేస్తున్న వారి ఇళ్లలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. లైసెన్స్ లేకుండా వడ్డీ, చిట్టీలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ తెలిపారు డీఎస్పీ కరుణాకర్ సీఐ శంకరయ్య తో సహా ఐదు బృందాలతో తనిఖీలు చేస్తున్నారు .

# ఆర్మూర్ ఎమ్మెల్యే పై హైకోర్టులో పిటిషన్

**-ఆస్తులు తక్కువ చేసి చూపెట్టారని పిటిషన్**
**-వేరువేరుగా పిటిషన్ వేసిన వినయ్ రెడ్డి, జీవన్ రెడ్డిలు**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజక వర్గం నుంచి ఎన్నికైన బీజేపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తన అఫిడవిట్ లో ఆస్తుల తుక్కువ చేసి చూపెట్టారని ఆర్మూర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నుంచి పోటిచేసిన వినయ్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ నుంచి పోటి చేసి ఓటిమిపాలైన జీవన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖాలు చేసారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డిలు వేరువేరుగా ఈ పిటిషన్ లు దాఖలు చేసారు. ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ కు తాను సమర్పించిన అఫిడవిట్ లో ఆస్తులను తక్కువ చేసి చూపెట్టారని, ఆధారాలతో సహా ఆరోపిస్తూ ఓ పక్క కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సమీప ప్రత్యర్థి అయిన వినయ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మరోపక్క మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి సైతం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తప్పుడు లెక్కలు చూపెట్టారంటూ హైకోర్టును ఆశ్రయించారు. హైదరాబాద్ శివారులో ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని గోడౌన్ ను ఎన్నికల అఫిడవిట్ లో పొందుపరచలేదంటూ కోర్టును ఆశ్రయించారు. సమీప రాజకీయ ప్రత్యర్థులు ఈ అఫిడవిట్ పై హైకోర్టు ఇచ్చే తీర్పుపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది. కోర్టు తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**అక్షరవిజేత బయ్యారం :**



బయ్యారం మండలంలోని గంగంపల్లిలో గల అక్షర విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ...చిన్నారులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని విద్యతో చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు.విద్యతో పాటు చిన్నారులు క్రీడలలో కూడా పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని,చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు.అంతకు ముందు పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల విద్యార్థి సైనిక్ స్కూల్ కు ఎంపిక

**అక్షరవిజేత,రాజంపేట :**



రాజంపేట గ్రామానికి చెందిన విద్యార్థి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ నిర్వహించిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో పటేల్ శ్రీ మిదున్ ఆరవ తరగతిలో 2024 సం. కు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ఎంపిక పరీక్ష 300 మార్కులకు గాను 260 మార్కులు సంపాదించి సైనిక్ స్కూల్ కు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లి తండ్రులు అభినందించారు.విద్యార్థి తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థి ఎంపిక పట్ల శ్రీ మిదున్ కు అభినందనలు తెలియజేయడం పట్ల విద్యార్థి తండ్రి పటేల్ అనిల్ సంతోషం వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వద్లకొండ రవీందర్ గౌడ్**



**అక్షర విజేత కొండపాక :**
కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు దాసరి రాజు గారి సతీమణి దాసరి సంపూర్ణ కుటుంబాన్ని పరామర్శించి ఒదార్చిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు . వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆదుకుంటది అని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వద్లకొండ రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎం నర్సింలు, %ూజ% సెల్ గ్రామ అధ్యక్షులు కిషన్, సీనియర్ నాయకులు వద్లకొండ మల్లికార్జున్ గౌడ్ ముస్త్యాల మల్లయ్య, ఎం యాదగిరి సిహెచ్ రమేష విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ లోని ప్రేమలా గార్డెన్ లో కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్కను తెలంగాణ రాష్ట్ర పశు మిత్రల వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలని ఇతర కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ సీతక్కకు వినతిపత్రం ఇచ్చారు పశుమిత్రల అధ్యక్ష కార్యదర్శులు వనితా శ్రీలత జిల్లా నాయకులు పుష్ప మారుబాయి ఇతరులు పాల్గొన్నారు

# మంథని అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎర్రవెల్లి విలాసరావు కు సన్మానం

**-విలాస్ రావును సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు.**



**అక్షర విజేత, మహాదేవపూర్:**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన ఎర్రవెల్లి విలాసరావును ఇటీవల జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మంథని అసెంబ్లీ కోఆర్డినేటర్ గా ఎర్రవెల్లి విలాసరావును కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి నియమించడం జరిగింది. మంథని నియోజకవర్గం కోఆర్డినేటర్ గా ఎంపిక కావడం పట్ల విలాస్ రావును మాజీ ఉపసర్పంచ్ వొల్లాల శ్రీనివాస్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని సీనియర్ నాయకులు నారం రాంబాబు. గోనె వసంతరావు. పత్తి అశోక్. వొల్లాల శ్రీనివాస్. సంబరాతి సారయ్య. యూత్ కాంగ్రెస్ నాయకులు పట్టి రాజబాబు. దామరకుంట శ్రీకాంత్. గుజ్జుల దేవేందర్. గుజ్జుల రాజేందర్. షేక్ రఫీ. షేక్ సాదిక్. చందు. గుజ్జుల సాయి కృష్ణ. పోలం సంజీవ్. గోన సాయి శివారెడ్డి. పల్లె సంతోష్. గోనె మహేష్. నారం సాయికుమార్. కోడిపెల్లి మహేందర్. అరిగల కృష్ణమూర్తి గౌడ్. తదితరులు పాల్గొన్నారు

**గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తోడే మల్లారెడ్డి ని రాష్ట్ర మంత్రి సీతక్క అభినందించారు.**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సీతక్క రెబ్బెన మండలానికి విచ్చేసిన సీతక్క కిష్టాపూర్ గ్రామంకు చెందిన తోడే మల్లారెడ్డి కలుసుకున్నారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను వాటి నాయకత్వాన్ని నమ్మి పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తున్న తోడే మల్లారెడ్డి అభినందనీయుడని అన్నారు మల్లారెడ్డి లాంటి నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం భవిష్యత్తులో దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. తోడే మల్లారెడ్డి స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని ప్రతి నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆత్రం సుగుణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు

# వివిధ దేశాల కరెన్సీ ప్రదర్శన



**అక్షరవిజేత, బోథ్**
మండలంలోని సాకెర ప్రాథమిక పాఠశాలలో ఇంటర్ నేషనల్ హుమన్ రైట్ ఆర్గనైజేషన్ ఆదిలాబాద్ జనరల్ సెక్రెటరీ బాశెట్టి రాజ్ కుమార్ 40 దేశాలకు సంబంధించిన కరెన్సీ నోట్లు, నాణేలు మరియు పాత కాలంలో ఉపయోగించిన నాణేలు వాటి విలువ గురించి ప్రదర్శించి విద్యార్థులకు వివరించారు అదేవిధంగా ప్రమాద సమయంలో హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు పిసిఆర్ చేసేవిదానం ఎలా చేయాలో మాక్ టెస్ట్ ద్వారా తెలియచేశారు, తల్లి దండ్రుల ఫోన్ పిల్లలు వాడుతున్నప్పుడు ఆన్లైన్ గేమ్స్ ద్వారా, అపరిచిత వ్యక్తులతో ఫోన్ మాట్లాడటం ద్వారా వాళ్ళు చెప్పిన నంబర్స్ ఫోన్ లో ఎంటర్ చేయడం వల్ల జరిగే సైబర్ నేరాల గురించిన విషయాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియ చేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ అనూష, ఉపాధ్యాయులు జి కమలాకర్ సామాజిక కార్యకర్త శ్రీరామ్ విజయ్ అంగన్ వాడి కార్యకర్త సుశీల విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో క్రిమిసంహారకమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**అక్షర విజేత కొండపాక :**



అప్పుల బాధతో క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుకునూరు పల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ పి శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం కుకునూర్ పల్లి మండల కేంద్రానికి చెందిన పాల పరమేశ్వర్ గౌడ్(32) బ్యాంకు లోన్ తీసుకోని తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు తీసుకొని ఇంటి నిర్మాణం చేపట్టారు. కాలం సరిగా కాక పంటల పండకపోవడం తో గత కొద్ది రోజుల నుండి అప్పుల ఎలా తీర్చాలని మదనపడేవాడు. ఈ నేల 7 వ తేది నాడు వ్యవసాయ పోలం దగ్గరికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి అస్వస్థతకు గురై వాంతులు చేసుకోవడం తో కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా వైద్యులు పరీక్ష చేసి గుర్తు తెలియని క్రిమీ సంహరక మందు తాగడని పరిస్థితి విషమంగా ఉందిని తెలుపగా మెరుగైన వైద్యం కోసం ములుగు మండలంలోని లక్ష్మక్క పల్లి లోని ఆర్ వి ఎం ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కి భార్య ఆరో తరగతి, మూడో తరగతి చదువుతున్న ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# దేవరకొండ నియోజకవర్గం లో దూసుకుపోతున్న హస్తం జోరు



**అక్షరవిజేత, దేవరకొండ :**
దేవరకొండ నియోజక వర్గంలోని పిఏ పల్లి మండలంలోని చింతల్ తండా ఎంపీటీసి సుజాత హన్మ ,నకలపేట తండా గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బిక్కు నాయక్ మాకల్ లాల్ , శ్రీధర్ కొండమల్లెపల్లి మండలంలోని రామావత్ తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాండు, వార్డ్ మెంబర్ చందు, మోతిలాల్ వాడి మెంబర్లు గ్రామ ఉపాధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నా సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేసి,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. అని ఎమ్మెల్యే అన్నారు . ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి , నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , బొద్య నాయక్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరి కృష్ణ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అనుమతి లేని దాబాలపై పోలీసుల రైడ్

**అక్షర విజేత సిద్దిపేట :**
మెదక్ రోడ్ లో దుర్గా దాబాలో దాబా యజమాని మిద్ది మల్లేశం గౌడ్, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా దాబాలో మద్యం సేవించడానికి మద్యం ప్రియులను అనుమతించి, వారికి కావలసిన తినుబండారాలు సప్లై చేస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది, సిద్దిపేట రూరల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి దాబా యజమానిపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ దాబాలలో హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా మద్యం సేవించడానికి ఎవరిని అనుమతించకూడదు మరియు బెల్ట్ షాప్ నడిపితే, మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన మంత్రి సీతక్క



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో :**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క శనివారం రోజు ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం రెబ్బెన మండలంలో ని గంగాపూర్ గ్రామపంచాయతీలో వెలిసినటువంటి బాలాజీ వెంకటేశ్వర ఆలయానికి బయలుదేరి వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకొని దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తరువాత నంబాల గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రసన్న పరమేశ్వర ఆలయానికి బయలుదేరి స్వామి వారిని దర్శించుకున్నారు.

## భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణానికి గజ్వేల్ నుండి భద్రాచలం బయల్దేరిన గోటి తలంబ్రాలు

**అక్షరవిజేత,గజ్వేల్ :**



శ్రీరామనవమి నాడు భద్రాచలంలో కన్నుల పండుగగ జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి గజ్వేల్ నుండి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలను లక్షల మంది భక్తులచే పూర్తి చేయించి శనివారం నాడు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భద్రాచల దేవస్థానానికి బయల్దేరారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ 150 కిలోల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టి లక్ష మంది భక్తులే లక్ష్యంగా ప్రతి భక్తునిలో రామభక్తిని మేల్కొలిపి గోటి తలంబ్రాలలో పాలు పంచుకునేలా చేశామన్నారు. సోమవారం నాడు భద్రాచల దేవస్థాన అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

# నేడు కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య**

**అక్షరవిజేత, గజ్వేల్ :**



ఆదివారం రోజున మధ్యాహ్నం వంటి గంటలకు జగదేవపూర్ మండల కేంద్ర లోని "కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి" ఫంక్షన్ హాల్ లోమండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దాచారం కనకయ్య పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి హరీష్ రావు ,మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రా%శీ% రెడ్డి,మాజీ ఎంపీకొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి లు హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశానికి మండలం నుంచి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఈ సమావేశం ను విజయవంతం చేయగలరని కోరారు.

# బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సమావేశం



**అక్షరవిజేత,గజ్వేల్ :**
బిజెపి ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్ అధ్యక్షతన బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ సమావేశం బిజెపి సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎస్సీ మోర్చా పాత్ర కీలకమని ఎస్సీ బస్తీలకు వెళ్లి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు కమలం పువ్వు గుర్తుకు అత్యధిక ఓట్లు వేయించాలని మెదక్ పార్లమెంట్ పరిధిలో భారీ ఎస్సీ మోర్చా సమ్మేళనాన్ని నిర్వహించాలని, బిజెపి దళితులకు చేసిన పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాలలో జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే శేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మరాటి బాబు, జక్కుల వెంకటేశం, వడ్లూరి కనకయ్య, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిలు ముక్కా అనిల్, మల్లమర్రి సురేందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధులు బర్రె కిషన్, దుబ్బ రాజు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కెడి సామెల్, పెర్క రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంట వాన పాలు

**అక్షర విజేత పిట్లం :**



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ సిద్ధాపూర్ తదితర గ్రామాలలో రాత్రి వర్షానికి కొనుగోలు కేంద్రాలలో తెచ్చిపోసిన వరి జొన్నల ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోయి రైతులు అన్నమో రామచంద్ర అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాలను చెప్పగానే ప్రారంభించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన సకాలంలో కొనుగోలు జరగకపోవడం వలన వర్షానికి కుప్పలు కుప్పలుగా ధాన్యం కొట్టుకపోయాయని రైతులు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన రైతుల బతుకులు మారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మౌనం రైతులకు శాపం కాకూడదని రైతులు కోరారు. ఇకనైనా అధికారుల యంత్రాంగం పంట నష్టం సర్వే చేయించి నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు.

# సమాచార హక్కు చట్టం గురుంచి అవగాహన సదస్సు



**అక్షర విజేత:మరికల్/ధన్వాడ :**
పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ (హై స్కూల్) కరస్పాండెంట్ మరాఠీ నారాయణ ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే కార్యక్రమాల్లో భాగంగా ఈ వారం ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు, విద్యార్థులకు విద్యతోపాటుగా సమాచార హక్కు చట్టం-2005 గురించి పరిచయం చేశారు. దీని యొక్క ప్రాధాన్యత, ఆర్టిఐ గురించి వివరిస్తూ సెక్షన్ 6(1),4(4),2(%జీ%)(2),6(2),6(3) గురుంచి సెక్షన్ 7(1),7(3),19(1),19(3) గురించి అక్కడున్న విద్యార్థులకు తగ్గట్టుగా బోర్డుపై సమాచారం కోసం దరఖాస్తు రాసే విధానం గురుంచి , వివిధ సెక్షన్ల గురించి వివరించడం జరిగింది. తర్వాత స్కూల్ కరస్పాండెంట్ మరియు, స్టాప్ అందరు కలసి వెంకటేష్ కు సన్మానం చేయడం జరిగింది.

### ఉపసర్పంచ్ విఠల్ నాయక్ కుటుంబానికి మనోధైర్యం కల్పించిన ఆపద్బాంధవుడు.!!

**-జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత ,శివంపేట.**
శివంపేట మండలంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ తాజా మాజీ ఉపసర్పంచ్ విఠల్ నాయక్ ఇటీవల యాక్సిడెంట్లో ప్రమాదంలో మోకాళ్ళ సర్జరీ అయినందున పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యుడు, జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,తన ఆరోగ్యం గురించి తెలుసుకొని హాస్పిటల్ ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. తనకేదన్న సాయం కావాలన్నా నేనున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,యూత్ ప్రెసిడెంట్ మాలోత్ బాలు నాయక్, రవి నాయక్,హనుమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అర్ధరాత్రి భారీ చోరి



**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :**
నగరంలో శుక్రవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. కిటికీని తొలగించి ఇంట్లో చొరబడిన దొంగలు పెద్దఎత్తున బంగారం, నగదు అపహరించారు. అయితే ఆ సమయంలో కుటుంబీకులు ఇంట్లోనే ఉండడం గమనార్హం. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ రెడ్డి నగరంలోని కేసీఆర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. కుటుంబ సభ్యులు పడక గదిలో నిద్రించగా అర్ధరాత్రి సమయంలో మరో పడక గది కిటికీని ధ్వంసం చేసిన దొంగలు లోనికి ప్రవేశించి అల్మారాలో దాచి ఉంచిన 30 తులాలకు పైగా బంగారు ఆభరణాలు, రూ.2 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఉదయం లేచేసరికి అల్మారా తెరిచి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రాల నేపథ్యంలో మహిళ దారుణ హత్య

**- హత్యచేసి కోస్లీ అలీసాగర్ కెనాల్ లో పడేసిన నిందితులు**
**-రెంజల్ మండలం బోర్గం గ్రామంలో దారుణం**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
మూఢనమ్మకాలు, మంత్రాల నేపథ్యంలో రెంజల్ మండలం బోర్గం గ్రామంలో మంగళి చంద్రకళ అనే మహిళను దారుణంగా హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల నవీపేట్ మండలం కోస్లీ గ్రామ శివారులోని అలీసాగర్ లిఫ్ట్ కెనాల్ లో గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉందనే సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు పంచనామ అనంతరం దర్యాప్తు చేయగా, సదరు మహిళ రెంజల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. తలపై గాయం ఉండడంతో అనుమనదాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా, రెంజల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన మృతురాలు మంగళి చంద్రకళ మంత్రాలు చేస్తున్నదనే నేపథ్యంలో హత్య చేసి కోస్లీ కెనాల్ లో పడేశారని తెలుస్తోంది. నిందితులు మృతురాలికి 50 వేల రూపాయలు బాకీ ఉన్నారని, పోలీసుల విచారణలో తెలిసింది. నిందితులను పోలీసుల అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

# ఉమ్మడి జిల్లాల పోలీస్ సంఘం అధ్యక్షులకు సన్మానం

**అక్షర విజేత మోర్తాడ్ :**
కరీంనగర్, జగిత్యాల ఉమ్మడి జిల్లాల పోలీస్ సంఘం అధ్యక్షులు, రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ మామిడాల సురేందర్ ను శనివారం నిజామాబాద్ జిల్లా సోషల్ జస్టిస్ ఫర్, జాతీయ, జిల్లాల ప్రతినిధి బృంద సభ్యులు, జిల్లా అధ్యక్షులు బట్టి దత్తాత్రేయ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమాన్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నోముల సంపత్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పూదరి రాజేశ్వరి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాజుల వేణు గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నితిన్, కరీంనగర్ జిల్లా ఉ



పాధ్యక్షులు కె.వి రామకృష్ణ జాతీయ, ఆయా జిల్లాల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ ప్రతినిధి సభ్యులు శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు.

అక్షర విజేత



# రోజురోజుకు పెరుగుతున్న బంగారం ధర

-అయోమయంలో స్వర్ణకారులు

-బంగారం ధర పెరిగిన వ్యత్యాసాన్ని స్వర్ణకారులే భరించవలసిన పరిస్థితి

-రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకోవాలి

-స్వర్ణకారుడు కంకణాల ప్రకాష్ చారి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రోజురోజుకు బంగారం ధర పెరగడంతో స్వర్ణకారులు అయోమయ స్థితిలో ఉన్నారని స్వర్ణకారుడు కంకణాల ప్రకాశ్ చారి అన్నారు. శనివారం కంకణాల ప్రకాశ్ చారి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, బంగారం ధర రోజురోజుకు పెరగడంతో స్వర్ణకారులు అయోమయ పరిస్థితిలో ఉంటున్నారని అన్నారు. బంగారం ధర మారడంతో స్వర్ణకారులు ఆర్డర్లు పట్టుకొని ఒక తులం బంగారముకు ఆర్డర్ ఇస్తే అడ్వాన్స్ గా సుమారు 20000 ఇచ్చి మిగతా డబ్బులు వస్తువు తయారయిన తర్వాత ఇస్తామని అంటారని పేర్కొన్నారు. అంతలోపే ధరలు నిలకడగా లేకపోవడంతో ధరలు పెరగడం వలన స్వర్ణకారులు అప్పుల పాలయ్యే పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. చిన్నచిన్న స్వర్ణకారులు ఆర్డర్ పై ఇచ్చిన డబ్బులు ఆర్థిక పరిస్థితుల వలన డబ్బులు వాడుకోవడంతో అయోమయ పరిస్థితినీ ఎదుర్కొంటున్నారని తెలిపారు. బంగారం ధర పెరగడంతో స్వర్ణకారులు పనులు లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారులను ఆదుకోవాలని ప్రకాష్ చారి తెలిపారు. చిన్న చిన్న స్వర్ణకారులు నిత్యం బంగారం ధర పెరగడంతో అప్పుల పాలై కుటుంబాన్ని పోషించలేకపోతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మార్చి మాసంలో 62 వేలకు తులం బంగారం వచ్చేదని, ప్రస్తుతం తులం బంగారం ధర 73 వేలకు చేరుతుందని పేర్కొన్నారు. కస్టమర్లు ఆర్డర్ ఇచ్చిన సమయంలో ఉన్న బంగారానికే అమౌంట్ చెల్లిస్తారని, బంగారం ధర పెరగడం వలన ఆ వ్యత్యాసాన్ని స్వర్ణకారులే భరించవలసిన పరిస్థితి ఉందని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కస్టమర్లు ఆర్డర్ ఇచ్చే సమయంలో మొత్తం అమౌంట్ ఇస్తే ఎలాంటి సమస్య ఉండదని, కొన్ని డబ్బులు ఇచ్చి ఆర్డర్ ఇవ్వడం వల్ల స్వర్ణకారులు నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వర్ణకారుల బాధలను గుర్తించి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలని అన్నారు.

# అచ్చంపేట కల్వకుర్తి జోడెద్దులకు తోడుగా పార్లమెంట్ అభ్యర్థి గెలుపు

-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది

-డాక్టర్ మల్లు రవి



**అక్షరవిజేత,చారకొండ:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అధిక మెజార్టీ తో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని యువ ప్రధాని చేయడమే ముఖ్యంగా పనిచేస్తామని డాక్టర్ వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చారకొండ మండలం జూపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన పార్లమెంట్ ఎన్నికల రోడ్ షోలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి,అచ్చంపేట సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,మాజీమంత్రి చిత్తరంజన్ దాస్,ఏఐసీసీ నాయకురాలు ఇందిరా శోభన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కొరకు అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గం లో అధిక మెజార్టీతోగెలిపిస్తామని,ఈజోడెద్దులకుతోడుగా మల్లు రవిని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గెలుపు కొరకు తోడ్పడుతామని, కనుక అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గం లోని చారకొండ మండల ప్రజలు కల్లబొల్లి మాటలు నమ్మకుండా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లు అమలు కొరకు ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేంద్ర రాష్ట్ర ఎన్నికల హామీలను అమలు చేస్తామని అన్నారు.అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలిపిస్తారని అన్నారు.డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ అచ్చంపేట,కల్వకుర్తి నియోజకవర్గాల మాదిరిగా కల్వకుర్తి పార్లమెంట్ ను అధిక మెజార్టీ గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి మన జిల్లా వాస్తవ్యులు కనుక వారితో కలసి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నిలబెడతామని డాక్టర్ మల్లు రవి అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్,వెల్దండ మాజీ ఉపాధ్యక్షులు బాధగోని సాంబయ్య గౌడ్, చారకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బలరాం గౌడ్,మాజీ సర్పంచ్ రంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజ్,జిల్లా నాయకులు ముస్తఫా ముజిబాయి,జూపల్లి రాముల్ యాదవ్,ఎండి సిరాజ్,వెంకటయ్య గౌడ్,లింగాచారి,కృష్ణయ్య, వీరయ్య గౌడ్,శ్రీను,సురేష్,మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 పార్లమెంట్ సీట్లు గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి సుమారు 1000 మంది బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావు,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బండ్రు శోభారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల ఉన్న నమ్మకం, ప్రజాకర్షక పాలన పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కుత్బుల్లాపూర్ కబ్జాలకు అడ్డాగా మారిందని అన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన. భారతీయ జనతా పార్టీని ఎవరూ పట్టించుకోరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్,సురేష్ రెడ్డి,ఆవుల పావని జగన్ యాదవ్ ,రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ,కోలన్ వీరేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,ప్రసన్న జగదీష్ యాదవ్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఇందిరా,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫియా బేగం,సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,ఆవుల జగదీష్ యాదవ్,నాగరాజ్ యాదవ్, ఆశి మల్లేష్,తలారి సాయి ముదిరాజ్,సురేందర్ కుమార్ యాదవ్,మహేందర్,సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు,యువ నాయకులు, మహిళా నాయకులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు,ఇతర ముఖ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖ తనపై చేసిన ఆరోపణలు ఆ వాస్తవం

-కాంగ్రెస్ బిజెపి రహస్య ఒప్పందాలు ఎమ్మెల్యే సునీత రెడ్డి



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** నర్సాపూర్ లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో మంత్రి కొండా సురేఖ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తను కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సమయంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని అన్నారు .తనకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసి అవమానపరిచిన తర్వాతే తను టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. తను టిఆర్ఎస్ పార్టీలో చేరిన సమయంలో ఎటువంటి పార్టీ పదవి కూడా లేదని అన్నారు. మంత్రి కొండ సురేఖ తనను విమర్శించే ముందు ఎన్ని పార్టీలు మారారో ఆత్మ విమర్శన చేసుకోవాలని అన్నారు బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి వేసినట్లు అని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం తగదన్నారు కాంగ్రెస్ ,బిజెపి పార్టీ లు రహస్య ఒప్పందాలు పెట్టుకున్నాయని అందువల్లే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదని ఆమె అన్నారు .కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడిపోయిన అభ్యర్థిని తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అని చెప్పుకోవడం సరైంది కాదన్నారు ఈనెల 16న చౌటకూర్ లో నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు .ఈ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ ,నహీముద్దీన్ ,మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ,నాయకులు సత్యం గౌడ్, సూరారం నరసింహులు ,ఆంజనేయులు గౌడ్ ,కొన్యాల నరసింహారెడ్డి ,రింగుల ప్రసాద్, కొండి కుమార్ ,అశోక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫలితాలలో మధిర సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు విజయ దుందుభి



**అక్షరవిజేత, మధిర :** మధిర, ఏప్రిల్ 13ఫలితాల్లో మధిర పట్టణం లోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారు. గత జనవరి నెలలో జరిగిన సిమో నేషనల్ ఒలింపోయిడ్ ఫైనల్ పరీక్షలో 70 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 50 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించి, ఆలిండియా లెవెల్ లో మొదటి, రెండవ, మూడవ నాలుగవ మరియు ఐదవ బహుమతులు సాధించారు. అంతేకాకుండా 10 మంది విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజులతోపాటు, 5 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పాఠ శాల ప్రిన్సిపాల్ ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను బహుమతులతో పాటు, గోల్డ్ మెడల్, మరియు ప్రశంస పత్రాలను అందజేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం నుంచే సరైన పట్టుదలతో లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం శ్రమించి తప్పకుండా విజయం సాధించాలన్నారు. తరగతి నాలుగు గోడల మధ్య కేవలం చదువు మాత్రమే కాకుండా బాహ్య ప్రపంచంలో జరిగే ప్రతి పోటీ పరీక్షకు సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఈ పరీక్షలో మొదటిబహుమతి తొమ్మిదో తరగతి చదువుతున్న(సీబీఎస్ఈ) ఎం.తేజ కార్తికేయ రెండవ బహుమతి తొమ్మిదో తరగతి చదువుతున్న కే. హరిదీప్ (స్టేట్ ) మూడవ బహుమతి తొమ్మిదవ తరగతి (సీబీఎస్ఈ) చదువుతున్న జి సాయి నాగజ నాలుగవ బహుమతి కె.ఆదిత్య సౌరి మరియు ఐదవ బహుమతి ఎనిమిదవతరగతి చదువుతున్న ఎం.రాజదుర్గారావు అందుకున్నారు. అంతేకాకుండా మిగిలిన విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజ్స్ తో పాటు, బంగారు పతకాలు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో భాగంగాపాఠశాలకరస్పాండెంట్ ,ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ముస్తాబైన గుండెపూడి దేవాలయం

-అందరి బంధువు అయినా శ్రీరాముడి పెళ్లికి ఊరంతా అతిధులే

-శ్రీరామనవమిన జరిగే సీతారాముల కళ్యాణ వైభవాన్ని కనులారా దర్శించుకోండి



**అక్షర విజేత మరిపెడ :** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో బుధవారం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అర్చకులు భక్త బృందం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవాలయం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో దాదాపు 181 సం రాల క్రితం ఈ గ్రామ దొరవారైన నూకల వెంకటనరసింహరెడ్డి ప్రతి సంవత్సరం భద్రాచలం స్వామి వారి కళ్యాణానికి వెళ్తూ స్వామివారిని ఆరాధిస్తూ ఉండగా ఒకరోజు ఆ భద్రగిరీశుడైన శ్రీరామచంద్ర ప్రభువు దొరవారికి స్వప్నంలో సాక్షాత్కరించి నీ భక్తికి మెచ్చాను భక్తా ఈ క్షేత్రంలో మాదిరిగానే (స్వామివారి తొడమీద అమ్మవారు కుర్చోనే ఉండటం) గ్రామానికి పడమర దిక్కున గల గుట్టలో నా విగ్రహాలు ఉన్నాయి. ఆ విగ్రహాలను తెచ్చి నా గుడి కట్టించమని స్వామి వారు వారితో చెప్పి అదృశ్యమవ్వగా వెంటనే స్వప్నంలో నుండి మేల్కొన్న ఆ దొరవారు భక్తి శ్రద్ధలతో వెళ్ళి స్వామివారు చెప్పిన ప్రదేశములో వెతుకగా అద్భుతముగా అక్కడ శ్రీ సీతారామచంద్ర అక్ష్మణ స్వామి మూలవిరాట్ విగ్రహాలు లభించగా అత్యంత ఆనందముతో అన్ని హంగులతో స్వామివారి ఆదేశానుసారము గుండెపుడి గ్రామంలో ఈ ఆలయ నిర్మాణం చేయటం జరిగినది. ఆ కాలంలో అనోటా, ఈ నోటా స్వామివారి మహత్తుని వినిన నిజాంనవాబు కూడా స్వామి వారిని దర్శించుకొని ముగ్ధుడై ఆలయానికి కొంత భూమిని ఇవ్వడం కూడా జరిగినది. ఈ ఆలయ విశిష్టత దేశంలోనే ఉత్తరాయణంలో ఒకసారి దక్షిణాయనంలో ఒకసారి సూర్యకిరణాలు స్వామివారి మీద పడటం ఈ క్షేత్రంలో తప్ప ఎక్కడా చూడలేము.దసరా సమయంలో 11 రోజులు, రథసప్తమి సమయంలో 11 రోజులు స్వామివారి మీద సూర్యకిరణాలు పడటం జరుగుతుంది ఈ ఖండాంతరాలకు వ్యాపించిన స్వామివారి మహత్తును విని ఎందరో వివాహం కానివారు, సంతానం లేనివారు, ఉద్యోగాలు రానివారు స్వామివారిని దర్శించుకొని స్వామివారి అనుగ్రహంతో వారి కోరికలు తీరటం ఇక్కడ సాధారణమైన విషయం. మారుమూల ఉన్న ఈ ఆలయ విశిష్టతను ప్రజలందరూ తెలుసుకోవడమే విశిష్టత ఉంది.కళ్యాణానికి ముందుగా ఇక్కడ దొరవారు ఇంట్లో ముత్యాల తలంబ్రాలు కలుపుకొని స్వామివారికి కల్యాణానికి అందిస్తారు. అందరి బంధువు అయినా శ్రీరాముడి పెళ్లికి ఊరంతా అతిథులే శ్రీరామనవమిన జరిగే సీతారాముల కళ్యాణ వైభవాన్ని కనులారా దర్శించుకునేందుకు భక్తులు పరితపిస్తున్నారు. ఈ ఆలయ విశేషమైన స్థల పురాణం తో పాటు ఆలయానికి అనేకమైన విశేషాలు ఉన్నాయి. 17వ తేదీన బుధవారం అశేష భక్త జనుల కొలాహాలం నడుమ సీతారాముల కళ్యాణం జరుగునుంది.సీతారాముల వారి గురించి చెప్పాలంటే జ్యోతిష శాస్త్ర పరిశోధనల ప్రకారం శ్రీరాముడు క్రీస్తు పూర్వం శాలివాహన శకం 5114, జనవరి 10వ తేదీన జన్మించి ఉండవచ్చని భావిస్తున్నారు.శ్రీరాముడికి సీతమ్మకు శ్రీరామ నవమి రోజే వివాహం జరిగిందని పురాణాలలో ఉంది.శాస్త్రాలలో చెప్పిన దాని ప్రకారం ఈ లోకోత్తర కళ్యాణం జరిగినప్పుడే ఈ లోక కళ్యాణ యజ్ఞానికి హేతువుగా నిలబడిందని, రాముడు సీత ఇద్దరు సాధారణ వ్యక్తులు కాదని వెల్లడించారు. ఇంకా చెప్పాలంటే యజ్ఞ ఫలితం ఆధారంగా వీరిద్దరూ జన్మించారు. పుత్ర సంతానం కోసం దశరథ ఇంకా చెప్పాలంటే యజ్ఞ ఫలితం ఆధారంగా వీరిద్దరూ జన్మించారు. పుత్ర సంతానం కోసం దశరథ చేస్తారు.అప్పుడు శ్రీరాముడు జన్మించారు.యాగ శాల కోసం భూమిని తవ్వుతున్న జనకుడికి నాగేటి చాలు ద్వారా సీతమ్మ వచ్చారు.రామా అనే నామాన్ని ఉచ్చరించడం ఎంతో మేలు కలుగుతుంది.మన నోటి లోపల ఉండే పాపాలు అన్నీ పోతాయి.ఆ నామం యొక్క మంటల్లో అది దహించుకొని పోతుందని వేద పండితులు చెబుతున్నారు.

**రాములవారి బ్రహ్మోత్సవాల కార్యక్రమ వివరాలు :**

15-4-2024 సోమవారం రోజునఅంకురార్పణ,విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం

16-4-2024 అష్టదిక్పాలకబలి, అగ్నిప్రతిష్ట, మూలమంత్ర హవనం, ద్వజారోహణం. రాత్రి 7-00 గం "లకు గరుడముద్ద.

17-4-2024 బుధవారం రోజున సీతారాముల వారి స్వామి వారి కళ్యాణం,రాత్రి 7-00గం లకు ఎదుర్కోల్లసేవ (అలక)

18-4-2024 రాత్రి7-00గం లకు పొన్నసేవ.ఈ కార్యక్రమ నిర్వాకులు గుండా రామిరెడ్డి

19-4-2024 రాత్రి7-00గం లకు రథసేవ.ఈ కార్యక్రమ నిర్వాకులు గుండెపూడి గ్రామంలోని రెడ్డి కులస్తులు

20-4-2024 శనివారం రోజున

ఉదయం 8-00 గం"లకు వసంతోత్సవం (దోపు సేవ)

పూర్ణాహుతి రాత్రి 7-00 గం"లకు సప్తవర్ణ సేవలు, ద్వజ అవరోహణం రాత్రి 8 గంటలకు

ఈ కార్యక్రమం గుండెపూడి శ్రీ ఆంజనేయస్వామి భక్త బృందం చే నిర్వహించబడును 21-4-2024 ఆదివారం రోజున

రాత్రి 7-00గం" లకు ద్వాధశారాధన రాత్రి 9-00గం" లకు ఏకాంతసేవ (పవళింపు సేవ) ఈ కార్యక్రమ నిర్వాహకులు పూవ్వాడ హరిప్రసాద్ మంజుల దంపతులు నిర్వహిస్తున్నారు.

# మహనీయుని ఆశయాలు మరిచిపోకండి

**- నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి**



**కొల్చారం, అక్షర విజేత :** నవభారత నిర్మాత భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త గొప్ప మహనీయుని 133వ జయంతి వేడుకలు ఈనెల 14న ఆదివారం ప్రపంచవ్యాప్తంగా కన్నుల పండుగగా జరుపుకొనుటకు ప్రజల సిద్ధమయ్యారు, 1891 ఏప్రిల్ 14న జన్మించిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న మరణించారు, నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించి 133 సంవత్సరాలు పూర్తి కావస్తుంది ఈ సందర్భంగా ప్రపంచ మేధావిగా ప్రపంచ దేశాలలోనే ఒక దళిత కుటుంబంలో జన్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ ప్రపంచంలో ఆరడుగుల ఆ జాను బావుడు ఈ దేశంలో జన్మించడం ఈ దేశ ప్రజల కు ఎంతో గర్వకారణం కానీ ఆయన ఆశయాలు ఆదేశాలు సిద్ధాంతాలు మాత్రం పాలక ప్రభుత్వాలు నీరు కారుస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి, కుల నిర్మూలన కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతగానో కృషి అంతా ఇంతా కాదు, భారతదేశ మొట్ట మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు అరుదైన పీ, హెచ్, డి పట్టా తోపాటు లండన్ లో డాక్టరేట్ పట్టా కూడా పొందారు, ఎన్నో పీ. హెచ్, డి ల తోపాటు డాక్టర్ రేటు పట్టాలు పొందిన ఏ కైక వ్యక్తిగా ఈ ప్రపంచంలో అంబేద్కర్ కు సాటి లేరు, న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రంలో ఎన్నో పరిశోధనలు చేశారు ఆయన, 1956 సంవత్సరంలో హిందూ మతం నుంచి బౌద్ధ మతాన్ని స్వీకరించారు ఈ బౌద్ధమతంలో ఆయనతోపాటు లక్షలాది మంది దళితులు సామూహికంగా బౌద్ధమతంలోకి మార్పిడి అయ్యారు, రాజ్యాంగం పుస్తకం లోని అనేక అంశాలను పాలక ప్రభుత్వాలు కుటిల రాజకీయాల కోసం రాజ్యాంగ పుస్తకాన్ని రూపుమాపడానికి చేయడానికి కుట్రలు చేస్తున్నారని దేశ ప్రజలు గాండ్రిస్తున్నారు , ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు, రోజు రోజుకు రాజ్యాంగాన్ని పూర్తిగా రూపుమాపే విధంగా కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని పదే పదే విమర్శలు వస్తున్నాయని ఇందుకోసం పాలక ప్రభుత్వాలు తక్షణమే రాజ్యాంగం సవరణ పేరుతో రాజ్యాంగాన్ని నిర్మూలిస్తే సహించేది లేదని ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు 1990లో ఆనాటి భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రకటించింది 1956లో అక్టోబర్ 29న నాగపూర్ కేంద్రంగా బౌద్ధమతం ధర్మదీక్షలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు ఇప్పటికీ ముంబైలో డియర్ అంబెద్కర్ రాజగృహం ప్రస్తుతం రాజగిరి భవనంగా పేరు పెట్టారు అంబేద్కర్ స్మారక చిహ్నం ఇల్లు ముంబై నగరంలోని దాదర్ హిందూ కాలనీలో ఉంది ఈ రాజాగృహం రాజగిరి ని డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు సందర్శిస్తుంటారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్ర గురించి ఆయన విద్యాభ్యాసం గురించి ఆయన చిన్ననాటి నుంచి అంటరానివాడిగా పాఠశాలలో అగ్రవర్ణాలు అంబేద్కర్ పట్ల చూపిన వివక్షత వంటి అనేక సంఘటనలు ఇప్పటికీ రక్తపు మరకలు వెంటాడుతున్నాయి,ఎంత చెప్పినా అంబేద్కర్ గురించి తక్కువనే ఆయన జీవిత చరిత్ర ఎన్ని సంవత్సరాలు అయినా చెప్పడానికి సరిపడదు దేశవ్యాప్తంగా మొక్కుబడిగా జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆశయాలను ఆ దేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ తాను రచించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఈ సందర్భంగా ఈ దేశ రాజకీయ పార్టీల నాయకులు పాలక ప్రభుత్వాలకు చెందిన ప్రజాప్రతినిధులు చట్టసభల్లోని రాజ్యాంగ సభలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# లేతగా సమ్మగా ఎండల్లో హాయినిచ్చే ప్రకృతి ఫలం

**- లేలేత ముంజ నుంచి వచ్చే నీళ్లు యమ టేస్ట్**

**- వడదెబ్బ నుంచి ఉపషమనం..**

**-బరువు తగ్గిస్తుంది... మలబద్ధకాన్ని నివారిస్తుంది**



**కొల్చారం, అక్షర విజేత :** ప్రకృతి మనుషుల, కేసమేనా అన్నట్టు ఎన్నోరకాల నోరూరించే పండ్లను ప్రసాదించింది. ఈ ఫలాలను తినడం వల్ల వచ్చే ప్రతీ సమస్యకు విరుగుడునూ చూపిస్తుంది. ఓ వైపు భానుడు ఎర్రటి ఎండను ప్రసరిస్తూ చెమటలు కక్కించి నీరసపడిపోయేలా వేస్తున్నారు. దీంతో అనేక రకాల తో పాటు వడదెబ్బ ప్రతాపాన్ని కాల్సి వస్తోంది. సూర్యుడు వైపు మనిషిలోని నీటిని మెత్తం తాగినట్లు కొద్దిసేపు ఎండలో తిరిగితే నీరసం అవహిస్తుంది. అయితే దీని నుంచి బయట పడడానికి ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషధా లాంటి పండ్లు ఎన్నో ఉన్నాయి. వీటిలో మనకు వేసవిలో గుర్తురు వచ్చేవి మూడు. పుచ్చకాయలు, తాటి ముంజలు, కొబ్బరి నీళ్లు ఇవి నీరసపడిన మనిషికి తక్షణ ఉపశ మనాన్ని ఇస్తాయి. వడదెబ్బ నుంచి రక్షి స్తాయి. సీజనల్గా వచ్చే తాటి ముంజలు గురించి తెలుసుకుందాం...

సమ్మర్లో మాత్రమే దొరికే కూలింగ్ ఫుడ్స్ లో తాటి ముంజలు కూడా ఒకటి. తాటి ముంజల్లో వుండే కొబ్బరి నీళ్ళ లాంటి తియ్యటి నీళ్ళు మీదు పడకుండా తినటం ఒక సరదా.... వేసవిలో ప్రత్యేకంగా లభించే తాటిముంజలు, పుచ్చకాయలు ప్రజలు భానుడి తాపాన్ని తట్టుకునేందుకు అత్యంత ప్రియంగా విటిని తించారు. అదేవిధంగా శీతాల పానియాలపై కూడా ఎక్కువ మోజు చూపుతారు.అందులో భాగంగానే వేసవి కాలంలో వచ్చే తాటిముంజలకు భలే గిరాకీ ఉంటుంది.వేసవిలో విరివిగా లభించే వీటివల్ల కలిగే మేలు అంతా ఇంతా కాదు దాహార్తిని తగ్గించి. శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాదు.. అందానికి ఎంతో మేలుచేస్తాయివి. ఒకరకంగా చెప్పాలంటే దీన్ని ఐస్ ఆపిల్ అంటారు. ఈ ఐస్ ఆపిల్లో బోలెడు హెల్త్ బెనిఫిట్స్ కూడా ఉన్నాయి. ఇందులో విటమిన్ బి, ఐరన్, కాల్షియం వంటివి పుష్కలంగా ఉంటాయి. తాజాగా ఉండే ఈ తాటిముంజ జ్యూసీ లిచీ ఫ్రూట్ లా ఉంటుంది. రుచి తాజా లేలేత కొబ్బరి బోండాం టేస్ట్ కలిగి ఉంటుంది. కాలిన గాయాలకు, మచ్చలు, దద్దుర్లు వంటి సమస్యల్ని నివారించేందుకు తాటిముంజల్నీ తీసుకుని గుజ్జులా చేసి అందులో కొద్దిగా పాలపొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా రాసుకొని కాసేపయ్యాక కడిగేయాలి. ఇలా తరచు చేస్తుంటే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. శాస్త్రవేత్త నిపుణులు చెప్తున్నారు. వీటితో పాటు మరికొన్ని ఆరోగ్యప్రయోజనాలల గురించి తెలుసుకుందాం...

**వడదెబ్బ నుంచి ఉపశమనం**

వేసవిలో ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు ఈ ముంజలు ఎంతగానో ఉపయోగపడుతాయి. తాటి ముంజ మనిషికి ఎంతో మేలు చేస్తుంది. మనిషి శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గి జీర్ణక్రియ బాగా జరుగుతుంది. శరీరానికి మంచి చల్లదనాన్ని అందిస్తుంది. ఎండాకాలం ఈ తాటి ముంజల్లో నీళ్లు చాలా చలువ చేస్తాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకి ముసలి వాళ్లకి చాలా మంచిది.

**వేసవిలో మస్తు డిమాండ్**

సీజనల్గా వచ్చే తాటి ముంజలకు డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. గ్రామాల్లోవిరివిగా లభించే తాటి ముంజలు ఇప్పుడు పట్టణాల్లో కూడాదర్శనమిస్తున్నాయి.గ్రామాల నుంచి అనేక మంది గౌడన్నలు ఆటోల్లో తీసుకొచ్చి పట్టణాల్లో విక్రయిస్తుంటారు. దీంతో వారికి కొద్ది రోజులు ఉపాధి లభించడంతో పాటు పట్టణ వాసులకు అందుబాటులోకి తెచ్చినట్టవుతోంది.

# ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్, ర్ అండ్ బి ఇంజనీర్ అధికారులు



**అక్షరవిజేత పెద్దపల్లి జిల్లా మంథని ప్రతినిది :** రామగిరి మండలం కల్వచర్ల నుండి రత్నాపూర్ మరియు బేగంపేట్ %ఇ% రోడ్ నుండి ఆదివారంపేట్ వరకు ఫోర్ లైన్స్ రోడ్ విస్తీర్ణం పనులు జరుగుతున్నది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడం వాళ్ళ దుమ్ము ధూళి తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సింగరేణి కార్మికులు మరియు చుట్టూ ప్రక్కల ఉన్న జనాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి పూట దుమ్ము వలన చాలా ఇబ్బందులు పడుతున్నారాని దుమ్ము రాకుండా వాటర్ టాంకర్ లతో వాటర్ స్ప్రే చేయించాలి అని ఎన్ని సార్లు చెప్పిన కూడా ఎవ్వరు పట్టించుకోవట్లేదు రాత్రి పూట ఇ దుమ్ము వలన వాహనాలు ఒకదానికి ఒకటి కనపడక ఆక్సిడెంట్ లు అయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ కూడా అధికారులు తమకు ఏమి పట్టనట్టుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్య సమాధానం.దీనిపైసమగ్ర విచారణ జరిపించి సంబంధిత అధికారుల పైన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు మరియు సింగరేణి కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# కృష్ణవేణి హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ మరియు స్పోర్ట్స్ %డ% కల్చరల్ కార్యక్రమాలు




**అక్షరవిజేత మంథని ప్రతినిధి :** మంథని పట్టణంలో గల కృష్ణవేణి హై స్కూల్ లో శనివారం రోజున గ్రాడ్యు వేషన్ మరియు స్పోర్ట్ అండ్ కల్చర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిండర్ గార్టెన్ విద్యార్థులకు కన్వోకేషన్ వట్టాలు అందజేసి అభినందించారు.అలాగే పలు ఆటలపోటీలలో గెలుపొందిన వారికి మరియు ఐఐటి , నీట్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలాతో అలరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాలోన్నారు.

# ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత కీలకం



**అక్షర విజేత ఏలూరు :** ఎన్నికల కమీషన్ కు మైక్రో అబ్జర్వర్లు కళ్లు, చెవులు వంటివారు. మైక్రో అబ్జర్వర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్. ఎన్నికలను స్వేచ్ఛాయుత,ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు . శనివారం ఏలూరు సర్. సి ఆర్ ఆర్ కళాశాల ఆడిటోరియంలో సార్వత్రిక ఎన్నికల మైక్రో ఆబ్జర్వర్లకు తొలివిడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ హాజరై మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల నిర్వహణ అంశాల పర్యవేక్షణలో వారు గమనించాల్సిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమీషన్ కు కళ్లు, చెవులు వంటి వారని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అంశాలు సక్రమంగా అమలు చెయ్యాలన్నారు.

# జిపిఎల్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**అక్షర విజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామపంచాయతీలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గూడెం గ్రామంలో జిపిఎల్ క్రికెట్ పోటీలను నిర్వహించారు.ఈ యొక్క టోర్నమెంట్ కు మొదటి బహుమతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు 20.000/-రూపాయలు,మందడి చిదంబరం రెడ్డి 10,000/-రూపాయలు, రెండవ బహుమతిగా టోర్నవెంట్ కు సహకరించారు.ఈ టోర్నవెంటును చిన్నంబావి మండల అధ్యక్షుడు బి.చంద్రశేఖర్ యాదవ్ ప్రారంభించి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల ఉల్లాసంగా ఉత్సాహంగా మరియు మానసిక ఒత్తిడిని తగ్గించడానికి శరీర దృఢత్వానికి ఎంతగానో దోహదవడతాయని అన్నారు .క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ఆటల పోటీలను నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ క్రికెట్ క్రీడాకారులు శాలువా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్నంబావి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్,మందడి చిదంబరం రెడ్డి,మండల నాయకులు గజ్జె ఈదన్న యాదవ్,గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ నాయుడు, కురుమయ్య, వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ గోపాల్,గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్ కృష్ణ

**-నియామక పత్రం అందజేసిన జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరెడ్డి**

**-శుభాకాంక్షలు తెలిపిన పలువురు బిజెపి పార్టీ నాయకులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్ కృష్ణ ను నియమించామని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని స్టేషన్ ధరూర్ గ్రామానికి చెందిన ఎస్ కృష్ణ ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించి నియామక పత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి ఎస్ కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడైన మాధవ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి పార్టీ ఎదుగుదల కోసం శాయశక్తుల కృషి చేస్తానని, జిల్లా కార్యవర్గం ఏ పని చెప్పిన బాధ్యతతో నెరవేరుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్, బిజెపి పార్టీ ధరూర్ మండల అధ్యక్షుడు ఎం రమేష్, పాండు గౌడ్, రాజేందర్ గౌడ్, గిరి గౌడ్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ పై అవగాహన పలు చోట్ల ఓ ఆర్ యస్ పాకిట్స్ పంపిణి



**అక్షరవిజేత, మధిర :** మండలం పరిధి లో పీహెచ్సీ దెందుకు రు వైద్య లు డా పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ల్లో పట్టణల్లో పారా మెడికల్ సిబ్బంది ప్రజలు కు వడ దెబ్బ గురించి అవగాహన పరిచి అవసరం ఐనా వారికీ ఓ ఆర్ ఎస్ పాకిట్స్ సరఫరా చేస్తున్నారు అని ఆరోగ్యపరి వేక్ష కుడు లంకా కొండ య్య వివరించారు ఇందులో భాగంగా ఈ రోజు తొండ్ల గోపవరం తొర్ల పా డు ఖమ్మం పా డు చిలుకు రు దెందుకు రు దేశినేని పాలెం మహాదేవపురం మడు పల్లి మధిర టౌన్ లో ఆయా ప్రాంత ల్లో అంగన్వాడీ గ్రామ పంచాయతీ వీధి అరుగు లు వద్ద ప్రజలు కు మరియు ప్రత్యేక ము గా ఉపాధి హామీ కూలీ లుకు వడ దెబ్బ గురించి సంపూర్ణ గా అవగాహన పరచి ఓ ఆర్ ఎస్ పాకిట్స్ ఇస్తున్నారు అని ఆయన వివరించారు రైతు కూలీ లు ఉదయం పొలం వెళ్లి 11గంటలకు తిరిగి రావాలి అని ఖద్దర్ బట్టలు ధరించాలి అని వృద్ధులు గొడుగులు చెప్పులు ధరించాలి అని రంగు బట్టలు సిల్క్ బట్టలు ధరించ్చా వద్దు అని పలు విషయం లు ప్రజలు కు అవగాహన పరచి నారు . ఈ కార్యక్రమం లో పిహెచ్సి ఆరోగ్య పారా మెడికల్ సిబ్బంది సనప గోవింద్ సుబ్బలక్ష్మి కౌసెల్య లంకా కొండ య్య లు వంగూరి విజయకుమారి భారతి. లక్ష్మి డి లీలా సునీలా రాణి నాగమణి రాజేశ్వరి బి ఆరుణా జె విజయలక్ష్మి విజయకుమారి నాగమని బస్తీ. పల్లె దావా ఖానా వైద్య సిబ్బంది డా హేమ లత జాహ్నవి లు ఐశ్వర్య వెంకట లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ నాగేశ్వరావుఆయా ప్రాంత జిపి సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఐకేపీ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంపేట్ లో పందిరి రాట ఉత్సవం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ 1వ డివిజన్ హరితోనం కాలనీలోని ఉత్సవ కమిటీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో పందిరి రాట కార్యక్రమం ఘనంగా జరిగింది. పందిరి రాటకు పసుపు రాసి, కుంకుమ బొట్టు పెట్టి పూలతో అలంకరించి పూజలు చేశారు ఈ వేడుకకు హరితవనం కాలనీ, కేఆర్ సిఆర్ కాలనీ నుండి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై విజయ ప్రదం చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## చారకొండలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**-జీకే మాస్టర్ షోటో కాన్ కరాటే డు ఇండియా**
**-న్యూ హరిజోన్ స్కూల్ లో కరాటే బెల్ట్ ప్రధానం**




**అక్షరవిజేత,చారకొండ:**
జీకే మాస్టర్ షోటో ఖాన్ కరాటే డు ఇండియా వారి ఆధ్వర్యంలో చారకొండ మండలం లో శనివారం న్యూ హరిజోన్ పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడ జరిగింది. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు,వారికి జీకే మాస్టర్ షోటో ఖాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జి కృష్ణయ్య సీనియర్ ఎగ్జామినర్ శివకుమార్ విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించి అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ హైడ్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి,ఆత్మ రక్షణ కు కరాటే యోగ డాన్స్ నేర్పిస్తున్నాము నేటి సమాజంలో మహిళలు,బాలికల మీద జరుగుతున్న దాడులను ఎదురుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుంది. విద్యార్థులకు బెల్టులు, ప్రతిభ ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ గోపి లక్పతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టాపనకు ముఖ్య అతిథిగ హాజరైన శాసనసభ్యులు జారే ఆదినారాయణ



**అక్షరవిజేత చండ్రుగొండ :**
మండలం లోని టేకులబంజర గ్రామం లో శనివారం నాడు సీతారామచంద్ర స్వామి దేవాలయం లో ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంకి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగ హాజరై, వేదపండితులు ఇంద్రగంటి గంగాధర్ శర్మ నుండి ఆశీర్వచనాలు స్వీకరించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు , టేకులబంజర గ్రామ ప్రజలందరు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగ, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ భక్తులు కి స్వయంగ వడ్డించి,ఆడబిడ్డల చేత అన్నప్రసాదం స్వికరించారు, ఈ కార్యక్రమం లో ఎంపీపీ పార్వతి మండల కాంగ్రెస్ నాయకులు మాలోత్ భోజ్య నాయక్ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారెపల్లి శేఖర్, గుగులోత్ బాబు, రమణ, రాముడు, భీలు, నరేష్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ గద్వాల్ అజయ్ బర్తే సందర్భంగా ఒక అభిమాని రక్తంతో ఫోటో



**అక్షర విజేత గద్వాల:**
జోగులాంబ గద్వాల్ లో టిఆర్ఎస్ పార్టీ అజయ్ పుట్టినరోజు సందర్భంగా ఎంతోమందితో ఘనంగా పుట్టినరోజు ఫంక్షన్ను చేయడం జరిగింది. ఎంతో మంది అభిమానులతో ఆకట్టుకున్న ఆయన కు మల్లకల్ మండలం ఎల్కూరు గ్రామం సలీం అనే వ్యక్తి ఆయన రక్తంతో ఆయన ఫోటోను గీయించాడు ఆయనకు ఎంతో అరుదైన అభిమానిగా ఉన్నాడు ఆయన మీద ఉన్న అభిమానంతో సంతోషంతో ఆయన బర్త్డే ను ఎల్కూరు గ్రామ యూత్ అంతా కలిసి ఆయన బర్త్డే ప్రోగ్రాంలో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ జలదీక్షలతో ఉన్న జలాలు కూడా ఆవిరి అయిపోతాయి.

**- వర్షాకాలంలో ఉన్న ప్రభుత్వం ఎవరిది?**
**- కాంగ్రెస్ పార్టీ గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి.:**
బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను చూడలేక గత వర్షాకాలంలో వానదేవుడు వానలు రాకుండా చేశాడని గద్వాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇసాక్ అన్నారు. శనివారం గద్వాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల దీక్షలో పాల్గొన్నందుకు సిద్ధమైన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కరువుకు ప్రధాన కారణం ఎవరో తెలిసి మాట్లాడుతున్నారా గత వర్షాకాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నది మీ పార్టీ కదా! ఆ విషయాలు మరిచి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను సూటిగా ప్రశ్నించారు. సాగు నీరు, త్రాగునీరు గురించి మాట్లాడే ముందు జురాలలో రెండు టిఎంసి నీళ్లను ఎందుకు తరలించించారో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా 1.89 కోట్లు తాగునీటి కోసం జోగుళాంబ గద్వాల జిల్లాకు కేటాయించిందని, చిత్తశుద్ధి గల ప్రభుత్వం,యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లతిపురం వెంకట్రామిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్,తుమ్మల నర్సింహులు యాదవ్,డిటిడిసి నర్సింహులు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దొడ్డి రామకృష్ణ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు,గుడ్డెందొడ్డి నర్సింహులు తదితరులు ఉన్నారు.

## మెదక్ లో కాషాయం జెండా ఎగరడం ఖాయం

**- మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం**
**- మెదక్ ఖిలాపై కాషాయ జండా ఎగరడం ఖాయం**
**- బీజేపీమాజీ మండల అధ్యక్షుడు తొడుపునూరి రమేష్ గుప్తా**



**అక్షరవిజేత,గజ్వేల్/మర్కుక్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ మర్కుక్ మండల పరిధిలోని బీజేపీ సీనియర్ నాయకుడు మండల మాజీ బిజెపి అధ్యక్షుడు తొడుపునూరి రమేష్ గుప్తా శనివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ బిఆర్ఎస్ అవినీతి పార్టీలుగత పది సంవత్సరముల కాలంలో బి జె పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి అవినీతి రహిత పాలనే బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ని అధిక మెజార్టీతో గెలిపిస్తుంది మెదక్ ప్రజలు అందరూ ప్రధానిగా మోడీ ఉండాలని దేశ రక్షణ ప్రజా సంక్షేమం బిజెపి వల్లే సాధ్యపడుతుందని పేదలకు గత మూడు సంవత్సరాలుగా అన్నపూర్ణ పథకం ద్వారా బియ్యం ఉజ్వల ద్వారా గ్యాస్. రైతులకు కిసాన్ సామ్మాన్ యోజన ద్వారా పెట్టుబడి మహిళలకు సామాజిక భద్రత మరియు 33 శాతం రిజర్వేషన్, ఆర్థికంగా వెనుకబడిన ఓసి వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇంకా అనేక పథకాలు చివరి వ్యక్తి వరకు అందే విధంగా ఉంటున్నాయని అందుకే ప్రజలు బిజెపికి 400 పైగాఎంపీ సీట్లు దాటాలని అందులో మెదక్ సీట్ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నారు కాంగ్రెస్ బిఆర్ఎస్ గెలిస్తే అవినీతి మతకలహాలు బాంబు పేలుండ్లు తప్పా అభివృద్ధి జరగదని ఈ రెండు పార్టీలు హిందువులపై దాడులు జరిగితే హిందూ పూజారులను హత్య చేస్తే సంతోషించే పార్టీలు అందుకే దీటైన రక్షణ సుపరిపాలన సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ తో పాలన అందించే బిజెపి పార్టీ మెదక్ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మర్కూక్ మండల ప్రజల్ని మరియు మెదక్ ప్రజలందరినీ సవినయంగా కోరారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి, దేవులసాథ్ బాపూజీ మరియు ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్

**- ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**



**అక్షరవిజేత,కొండమల్లె పల్లి :**
కొండమల్లేపల్లి మండలంలోని చింత చెట్టు తండాలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి,దేవులసాథ్ బాపూజీ మరియు ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారిని దర్శించుకున్న దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి , జాలే నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి , దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ,ఎంపీటీసీ లక్కీ దాస్ నాయక్ , మాజి సర్పంచ్ కైక బద్దు నాయక్ ,వడ్త్యా దేవేందర్ నాయక్ , లోకసాని శ్రీధర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపిటిసి జగన్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, లాలు నాయక్, భీమ్ సింగ్, జరుపుల శంకర్ , జరుపుల రవి తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో పారిశుద్ధ్య లేమితో ఇబ్బంది పడుతున్న ప్రజలు



**అక్షరవిజేత,మధిర :**
మధిర అందుబాటులో లేని మధిర మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త ఆటోలుగత రెండు నెలలుగా రిపేర్లు నెపంతో షెడ్ కే పరిమితంప్రజా శ్రేయస్సు కంటే పనులకే మక్కువ న్నట్లు వ్యవహరిస్తున్న మధిర మున్సిపాలిటీ. ఒకవైపు చెత్త తీయరు. మరోవైపు చెత్తను తగలబెడుతూ పర్యావరణ కాలుష్యానికి కానుకలుగా మారుతున్న మున్సిపాలిటీ అధికారులుపారిశుధ్యని పాటించుకోనిఅధికారులు–దుర్గంధంతో వెదజల్లుతున్న వీధులు. ఏ వీధిలో ఎప్పుడు పారిశుధ్యం జరుగుతున్నది తెలియని వైనం అసహనంలో ప్రజానీకంగతంలో లాగా వీధులు శుభ్రం చేసినప్పుడు ఆ వీధి వాసుల నుండి సంతకం తీసుకునేవారు ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి చెప్పిన మున్సిపాలిటీ. మున్సిపల్ సిబ్బంది వీధుల్లోకి వచ్చినప్పుడు అక్కడ నివాసం ఉండే వారి దగ్గర నుండి వీధిని శుభ్రం చేసిన క్లియరెన్స్ కోసం సంతకాలు తీసుకుంటే ఏ వీధిలో ఎప్పుడు ఏ విధంగా పారిశుధ్యం జరుగుతుందనేది క్లియర్ గా అర్థమవుతుందిఈ పద్ధతిని ప్రవేశపెట్టాలని అత్యధిక ప్రజలు కోరుతున్నారుపారిశుధ్యం సరిగా జరగకపోవడం వలన ఎక్కడబడితే అక్కడ పట్టణంలో ప్రధానమైన స్థలాల్లో చెత్త దర్శనమిస్తుంది. ఆ ప్రాంతాలు దుర్గంధంగా మారుతున్నాయిఇప్పటికైనా పాలకవర్గం కమిషనర్ దృష్టి పెట్టి ప్రధానంగా పారిశుద్ధ్య సమస్యను అరికట్టాలని మధిర మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఈశ ఆసుపత్రి ప్రథమ సంవత్సరం వార్షికోత్సవం

**- ఆసుపత్రి వ్యవస్థాపకులు జగ్గరి రత్నారెడ్డి**
**- ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ జగ్గరి భరత్ రెడ్డి, డాక్టర్ విశ్వతేజ రెడ్డి**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**
అతి తక్కువ ఫీజుతో అన్ని వ్యాధులకు నాణ్యమైన వైద్య చికిత్స అందిస్తున్నామని ఈశ ఆసుపత్రి వ్యవస్థాపకులు జగ్గరి రత్నారెడ్డి అన్నారు. అనుభవం గల వైద్య నిపుణులు ఈశ ఆసుపత్రిలో 24 గంటల పాటు అందుబాటులో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలోని ఈశ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈశ ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ జగ్గరి భరత్ రెడ్డి, డాక్టర్ విశ్వతేజ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఈశ ఆసుపత్రి వ్యవస్థాపకులు జగ్గరి రత్నారెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ జగ్గరి భరత్ రెడ్డి, డాక్టర్ విశ్వతేజ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలోహా 15 వేలకు పైగా ఓ పి డి వైద్య సేవలు, 1500 పైగా ఇన్ పేషంట్ సేవలు అందించామని పేర్కొన్నారు. 500 పైగా ఆపరేషన్లు, 300 పైగా అత్యవసర వైద్య సేవలు, 70 పైగా కాన్పులు చేశామని వారు వివరించారు. వరాంవంాల ప్రాంతంలో కార్పొరేట్ వైద్య సేవలను మించి వైద్య చికిత్సలు అందించడం ప్రత్యేకత అని వారు కొనియాడారు. ఈశ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు నెలల పాటు మోకాళ్ళ చిప్పలకు లక్ష రూపాయల ఖర్చుతో మంచి వైద్య చికిత్స అందజేయనున్నామని వారు వెల్లడించారు. ఏప్రిల్ 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఉచిత వైద్య చికిత్సలు అందజేయబడునని వారు తెలిపారు ఈశ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించిన వైద్య బృందం చంద్రు స్మిత, సుష్మా రెడ్డి అభినవ్ అజయ్ కుమార్ జ్యోత్స్న వైష్ణవ్ ప్రజ్ఞ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి,పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు



**అక్షర విజేత ఆదిలాబాద్ ప్రతినిధి :**
గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి,రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయితీల్లో సుమారు 4 నుండి 6 నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుకావున పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగ ఉపేందర్ అన్నారు ఈరోజు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారికి రెబ్బనలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2023 జులై, ఆగస్టు నెలలో కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేయటం జరిగింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలన్నింటిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో నాడు సమ్మె విరమించటం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులందరికి జీవిత బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు కల్పిస్తామని మెమో నెం. 4978/సిపిఆర్ %డ% ఆర్ఇ/డి2/ 2019-1, తేది: 14.08.2023 నాడు మెమో అన్ని జిల్లాల డిపిఓ గారలకు పంపించటం జరిగింది. కానీ నేటికి అనేక జిల్లాల్లో జీవిత బీమా సౌకర్యం కల్పించకపోవటంతో జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో ట్రాక్టర్ మరియు ఇతర ప్రమాదాల్లో కార్మికులు మరణించటం జరిగింది. కానీ వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి బీమా సౌకర్యం అందలేదు. అదే విధంగా కార్మికులందరికి 1వ పే కమీషన్ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ప్రకారం రూ.19వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జి.ఓ.నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్కలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని, జి.ఓ.నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలన్నింటిని యధావిధిగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి కూడా 5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, కార్మికులందరికి ఇయస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ జాతీయ. ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామ పంచాయితీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవాలని, ట్రాక్టర్ డ్రైవర్లందరికి పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతల యూనిఫాం, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, కారోబార్, బిల కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుధాకర్, వెంకటేష్, రమేష్,దేవాజి,శంకర్,శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## అన్విత్ ప్రీతమ్ కు పీఆర్ టీయూ అభినందనలు

**అక్షరవిజేత,పాపన్నపేట :**
రాష్ట్రీయ మిలటరీ స్కూల్లో సీటు సాధించిన మెదక్ పట్టణ విద్యార్థి అన్విత్ ప్రీతం ను మెదక్ జిల్లా పిఆర్టియు శాఖ అభినందించింది. మెదక్ పట్టణానికి కు చెందిన విద్యార్థి అన్విత్ ప్రీతం రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ లో సీటు సాధించడంపై మెదక్ జిల్లా పిఆర్టియు శాఖ శనివారం హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐదు రాష్ట్రీయ మిలిటరీ స్కూల్లో 300 సీట్ల కు జరిగిన ప్రవేశ పరీక్షలో మెదక్ పట్టణం కు చెందిన విద్యార్థి ఆన్విత్ ప్రీతం విజయం సాధించి మెదక్ జిల్లా పేరు ను భారతదేశంలో వినిపించే విధంగా ప్రీతం చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కేవలం ఐదు పాఠశాలే ఉన్నాయని వాటిలో మొత్తం సీట్లు 300 మాత్రమే ఉంటాయని, వీటిలో చేరేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతుంటారన్నారు. మెదక్ జిల్లా తరఫున సీటు సాధించిన ఏకైక విద్యార్థి కావడం, సైనిక పాఠశాలలో సైతం ఆల్ ఇండియా స్థాయిలో 399 ర్యాంకు సాధించి కోరుకొండ పాఠశాలలో కూడా ఆ విద్యార్థి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ కొనియాడారు .ఇదే కృషి ఇదే పట్టుదలతో అన్విత్ బాగా కష్టపడి చదివి మంచి ఉన్నతస్థాయిలో నిలబడాలని మెదక్ జిల్లా పిఆర్టియు శాఖ సూచించింది. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి యువతిని మోసం చేసిన యువకుడు

**-గర్భవతిని చేసి తనకేం సంబంధం లేదని బుకాయిస్తున్న యువకుడు**

**-న్యాయం చేయాలంటూ యువతి ఆవేదన**




**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :**
నిజామాబాద్ జిల్లా రూరల్ మండలం ఆకుల కొండూరు చెందిన విగ్నేశ్వరి అనే యువతి తనకు దీపక్ అనే యువకుడు మోసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఆ యువకుడు తనను గర్భవతి చేసి తమ కులానికి చెందిన దానివి కాదని గత కొంతకాలంగా మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మహిళా సంఘాల తో కలిసి బాధిత యువతీ మీడియాతో మాట్లాడారు. తనతో దీపక్ అనే వ్యక్తి గత సంవత్సరం క్రితం నుంచి సన్నిహితంగా ఉంటూ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి గర్భవతి చేశారని, ఆ తర్వాత తనను వదిలించుకోవడానికి లేనిపోని కారణాలు చెబుతూ నీకు నాకు ఎలాంటి సంబంధం లేదని మోసం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కులం తక్కువ యువతి అయిన నీతో నాకు పెళ్లి ఏంటి అని అవసరమైతే అబార్షన్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆమె వాపోయారు. అయితే నేను ఎట్టి పరిస్థితుల్లో అబార్షన్ చేసుకోనని తనకు న్యాయం జరగాలని బలవంతం చేసినప్పటికీ, తనను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ బలవంతంగా దీప కుటుంబ సభ్యులు నాతో అబార్షన్ చేయించారని ఆమె అన్నారు. అయితే తనకు న్యాయం చేయాలని విఘ్నేశ్వరి కోరారు.

## ఈతకు వెళ్లి ముగ్గురి బాలుర దుర్మరణం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
సరద కోసం చెరువులో ఈతకు వెళ్లితే మృత్యువు ముగ్గురిని కబళించిన సంఘటన శనివారం నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండలం ఓటడ్యాట్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. చెరువులో దిగిన ముగ్గురు బాలురు నీట మునిగి మృతి చెందారు. ఓడ్యాట్ గ్రామానికి చేందిన వేంకటేష్ (16), మహేష్ (17), నరేష్ (16) తిరుపతి, నవిన్ లు ఓడ్యాట్ పల్లి-మదన్ పల్లి మధ్య గల ధర్మాడి చెరువులో ఈత కోసం వెళ్లి వేంకటేష్, మహేష్, నరేష్ ఒకేసారి చెరువులో ఈత కోసం దిగి, ఈత రాక మునిగిపోయారు. గట్టు మీద ఉన్న మరో ఇద్దరు కేకలు వేస్తు వారిని కాపాడాలని ప్రయత్నం చేశారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈ విషయంను గ్రామస్థులకు తెలియ చేశారు. గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు అక్కడికి చెరుకోని చెరువులో గాలించారు. గల్లంతైన వేంకటేష్, మహేష్, నరేష్ మృత దేహాలను వెలికి తీశారు. ఈ మేరకు మాక్లూర్ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురిలో ఇద్దరు ఇటివల పదోతరగతి పరీక్షలు రాసారని, మరోకరు పని చేస్తు కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటున్నట్లు తెలిసింది. గ్రామానికి చెందిన ముగ్గురు బాలుర మృతితో ముగ్గురు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకోంది.

## మరికల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కళ నెరవేరేనా?

**-స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి...2024 - 25 విద్యా సంవత్సరానికి మంజూరు చేయించాలి**



**అక్షర విజేత, మరికల్ /ధన్వాడ :**
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక అర్ధాంతరంగా తమ చదువును మధ్యలోనే ఆపి వేస్తున్నారు. మరికల్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు నేటికీ కలగానే మిగిలింది. ఏటా మండలం నుంచి సుమారుగా 1200 మంది విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత అవుతున్నారు. మరికల్ పట్టణంలో ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, సుమారుగా 6 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. మండలంలోని పెద్దచింతకుంట, కన్మనూరు గ్రామాలలో ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారుగా పన్నెండువందల మంది విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత అవుతున్నారు. మరికల్ పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల నిరుపేద విద్యార్థులు పదవ తరగతి అనంతరం పై చదువులు చదవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల అర్ధాంతరంగా చదువును నిలిపి వేస్తున్నారు. అదే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంటే నిరుపేద విద్యార్థులు సైతం ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా పొందవచ్చు. మరికల్ పట్టణం నారాయణపేట జిల్లాకు ముఖద్వారం, అలాగే ప్రధాన కూడలి ఇంతవరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పులి మామిడినవీన్ గుప్తా ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక!!

**-ఆవుల రాజిరెడ్డి సమక్షంలో చేరిక!**



**అక్షర విజేత, శివంపేట.**
శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడినవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి గారి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మైనార్టీ బి ఆర్ ఎస్ నాయకులు దావుద్, మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు బాసంపల్లి స్వామి గౌడ్, కమలయ్యగారి రాములు ,కంటాల నాగయ్య గుప్తా ,లస్కర్ పాండు, అనిల్ ,పార్టీలో చేరినారు. అదేవిధంగా చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎత్తేశాం అతని బృందం 20 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. శభాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి యాదగిరి అతని 20 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వీరందరినీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడినవీన్ గుప్తా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలహీన వర్గాల బిడ్డ నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పి ఎన్ జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ5 హిందూ ధర్మ పంచాంగం ఆవిష్కరణ

**-డోర్నకల్ ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



**అక్షర విజేత మరిపెడ:**
శ్రీ క్రోది నామ సంవత్సరంలో ప్రజలు అన్ని విధాల పురోగమన దిశలో సాగాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీవీ5 హిందూ ధర్మం పంచాంగాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు, రైతులు, విద్యార్థులు అన్ని విధాల అభివృద్ధి చెందాలని కోరారు. ఈ నూతన సంవత్సరంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి,రైతులు సంతోషంగా ఉండాలని ఆశించారు. విద్యార్థులకు ఈ కొత్త సంవత్సరం అన్ని విధాల కలిసి రావాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధసిరి అంబరీష, ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మించు అశోక్ గండి వీరభద్ర షేక్ తాజుద్దీన్ ,రవి నాయక్ పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని 8 వాహనాలను సీజ్



**అక్షర విజేత సిద్దిపేట :**
ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయబ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహానానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని ట్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

## త్రాగునీటి విషయంలో ప్రభుత్వం తను చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**-నారాయణపూర్ డ్యాం నుండి ఐదు టీఎంసీ నీటిని వదలాలి.**

**-ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం త్రాగునీటి సమస్యను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటక రాష్ట్రంలోని నారాయణ పూర్ డ్యామ్ నుండి ఐదు టీఎంసీ ల నీటిని జూరాలకు విడుదల చేయలని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం త్రాగునీటి సమస్యపై స్పందించకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిరసనగా గద్వాల పట్టణంలో సోమవారం జలదీక్ష నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో త్రీవ నీటి ఎద్దడి నెలకొన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందన లేకపోవడం విచారకరమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన కుంటు పడిందని ఆయన విమర్శించారు. సోమవారం జరిగే జలదీక్ష నిరసన కార్యక్రమానికి రైతులు , మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగి రెడ్డి ,సతీష్, రాము, సంగల నరసింహులు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరిన అన్నారం మాజీ సర్పంచ్

**– మోడీ తోనే అభివృద్ధి సాధ్యం**

**- జహీరాబాద్ లో భారీ మెజారిటీతో గెలుస్తాం**

**-బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్**




**అక్షర విజేత పిట్లం :**
పిట్లం మండలం అన్నారం కలన్ సర్పంచ్ కాశీరాం, ఉప సర్పంచ్ బాలాజీ తో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. టేక్మల్ లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ, జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో సర్పంచ్ కాశీరాం, ఉప సర్పంచ్ బాలాజీ బీజేపీ లో చేరారు. పాటిల్ వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ.. నరేంద్రమోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని, ఈ పదేళ్లలో మోడీ నాయకత్వం లో దేశం ప్రగతి వైపు పరుగులు తీసిందని, ప్రజలు మరోసారి మోడీ నే ప్రధాన మంత్రి ని చేయాలని నిశ్చయించుకున్నారని అన్నారు. జహీరాబాద్ లో భారీ మెజారిటీతో విజయఢంకా మోగిస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన జుక్కల్ యూత్ నాయకులు సాదగర్ ఆరవింద్



**అక్షర విజేత పిట్లం :**
పిట్లం: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ యూత్ నాయకులు సౌదగర్ అరవింద్ హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో శనివారం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆరవింద్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ రామకృష్ణ రెడ్డితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తదితర సూచనలు ముఖ్యమంత్రి ఇవ్వడం జరిగిందని పెర్కొన్నారు. ఎన్నికల్లో జహిరాబాద్ పార్లమెంట్ పరిది మొత్తం తిరిగి ఎంపీ అభ్యర్థి సురేష్ శేట్కార్ గెలుపుకు కృషి చేస్తానన్నారు.